12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 2 సంచిక : 26 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు గురువారం 1 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :2 ISSUE :26 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE THU 1 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur





- 93 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన విశాఖ పోర్టులో అసలేం జరుగుతోంది?
- దేశ ఆర్థిక వ్యవస్థకు వాణిజ్య ద్వారం... ఇప్పుడు పరిపాలనా వ్యవస్థపై ప్రశ్నలు
- కేంద్ర ప్రభుత్వ పరిధిలోని మేజర్ పోర్టా?.. కొందరు అధికారుల ‘ప్రైవేట్ సామ్రాజ్యమా?’
- పైస్థాయి పెత్తనం కింద కిందిస్థాయి ఉద్యోగుల గొంతు నలిగిపోతోందా?
- కమర్షియల్ నిర్ణయాల్లో పారదర్శకత ఎంత?.. వ్యక్తిగత ప్రభావం ఎంత?
- బెర్త్ కేటాయింపు నుంచి కార్గో హ్యాండ్లింగ్ వరకు... నిర్ణయాల వెనుక అసలు వ్యవస్థ ఏమిటి?
- ఫైళ్లు తెరిస్తే కనిపించేది పారదర్శకతా?.. మరో కథా?

**‘పెన్ పవర్’ గ్రౌండ్ రిపోర్ట్ - - ఎపిసోడ్-1**

వివరాలు 2లో..

## రష్యా సైన్యంలో చేరొద్దు.. అది చాలా ప్రమాదకరం!

### భారతీయులకు కేంద్రం తీవ్ర హెచ్చరిక



- డబ్బు ఆశతో ప్రమాదకర మార్గంలో వెళ్లొద్దని సూచన
- పౌరసత్వం వదులుకుని మరీ కొందరు సైన్యంలో చేరుతున్నారని ఆందోళన
- ఇప్పటివరకు 139 మందిని సురక్షితంగా వెనక్కి రప్పించినట్లు వెల్లడి
- మిగిలిన వారిని రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని స్పష్టీకరణ

- మిగతా 2లో



## విమానాన్ని కూల్చివేసేందుకు యత్నించాడు

**పెన్ పవర్ డెస్క్:** ఫ్లైదుబాయ్ విమానంలోని ఓ పైలట్.. తోటి పైలట్‌ను కత్తితో పొడిచి, విమానాన్ని కూల్చివేసేందుకు యత్నిం చాడని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఆరోపించారు. ప్రయాణికులు, సిబ్బంది కలిసి అతడిని కట్టడి చేసి.. పెను ప్రమాదాన్ని నివారించారని తెలిపారు.

- మిగతా 2లో

# మహిళలకు ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

- విజయవాడలో ‘పేదలకు పట్టాభిషేకం’ కార్యక్రమం
- 120 ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం చూపినట్లు తెలిపిన సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా 26,401 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ



**పెన్ పవర్ డెస్క్:** తమ ప్రభుత్వం 120 ఏళ్ల నాటి ఇళ్ల స్థలాల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలోని మకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన ‘పేదలకు పట్టాభిషేకం’ కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొంత ఇల్లు అనేది పేదల జీవితకాల స్వప్నమని, దీని కోసం 40 నుంచి 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారు ఎందరో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 26,401 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఎన్టీఆర్

- మిగతా 2లో

## తిరుపతి నుంచి వారణాసికి 25 బైక్‌లు.. టీడీపీ నేతల సేవా సంకల్ప యాత్ర!

- సేవా సంకల్ప యాత్రను ప్రారంభించిన పల్లా శ్రీనివాసరావు
- తిరుపతి నుంచి వారణాసి వరకు బైక్ యాత్ర
- యాత్రలో పాల్గొంటున్న 25 మంది రైడర్లు
- టీఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో యాత్ర నిర్వహణ
- నాలుగు రాష్ట్రాల మీదుగా ఎనిమిది రోజుల ప్రయాణం

- మిగతా 2లో

**పెన్ పవర్ డెస్క్:** ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి నుంచి వారణాసి వరకు చేపట్టిన ‘సేవా సంకల్ప యాత్ర’ను



## ‘బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం’.. జగన్ మౌనంపై మంత్రి నిమ్మల ప్రశ్నలు



- వివేకా హత్యపై మంత్రి నిమ్మల తీవ్ర ఆరోపణలు
- కేసులో కీలక వ్యక్తుల మరణాలపై ప్రశ్నలు
- రూ.40 కోట్ల సుపారీ అంశాన్ని ప్రస్తావించిన మంత్రి
- ఈడీ అటాచ్‌మెంట్‌ను ప్రస్తావించిన నిమ్మల
- అజయ్ కల్లాం వాంగ్మూలాన్ని గుర్తుచేసిన మంత్రి

**పెన్ పవర్ డెస్క్:** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు సునీల్ యాదవ్ ఇచ్చిన వాంగ్మూలంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి

- మిగతా 2లో



## మోదీ-ట్రంప్ ఫోన్ కాల్.. వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు

- వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ
- ప్రాంతీయ పరిణామాలపై అభిప్రాయాల మార్పిడి
- ప్రపంచ శాంతి, భద్రతపై చర్చ
- సన్నిహిత సంబంధాలు కొనసాగించేందుకు అంగీకారం

**పెన్ పవర్ డెస్క్:** ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా భారత్–అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన అంశాలపై చర్చించారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని సమీక్షించినట్లు మోదీ తెలిపారు. ట్రంప్‌తో జరిగిన చర్చలు ఫలప్రదంగా సాగాయని మోదీ ‘ఎక్స్’లో వెల్లడించారు. భారత్–అమెరికా సమగ్ర గ్లోబల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సన్నిహితంగా కొనసాగాలని ఇరు దేశాల నేతలు అంగీకరించినట్లు తెలిపారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా ఇద్దరూ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచ శాంతి, భద్రతను ముందుకు తీసుకెళ్లేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

### లోకేశ్.. తీసుకున్న నిర్ణయంతో ఎమ్మెల్యేలు డమ్మీలుగా మారిపోయారా?

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలను టీడీపీ సీరియస్ గా తీసుకుంది. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికయిన తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో నారా లోకేశ్ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. నారా లోకేశ్ ఇప్పటికే ఎమ్మెల్యేలందరికీ స్పష్టమైన ఆదేశాలు అందచేశారు. విజయం మన వైపే ఉండాలని చెప్పారు. అలాగే అభ్యర్థుల ఎంపికలోనూ ఎమ్మెల్యేలకు అవకాశం ఇవ్వకుండా కేంద్ర పార్టీ కార్యాలయమే బాధ్యతలను తీసుకోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయంశమైంది. ఎమ్మెల్యేలు తమకు అనుకూలురైన వారిని ఎంపిక చేస్తారన్న అనుమానం లోకేశ్ కు వచ్చినట్లుంది. అలాగయితే పార్టీ కోసం కష్టపడుతూ, జెండా పట్టుకున్న వారికి అన్యాయం జరుగుతుందని భావించి లోకేశ్ ఈ నిర్ణయం తీసుకున్నారంటున్నారు. కానీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు ఎవరైనా వారిని గెలిపించుకుని రావాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపైనే పెట్టి లోకేశ్ వారికి పెద్ద బాధ్యతలను అప్పగించారు.

#### పార్టీ కార్యాలయంలోనే...

అభ్యర్థుల ఎంపికపై మంత్రి నారా లోకేశ్ పార్టీ కార్యాలయాల వేదికగా పారదర్శకమైన కసరత్తు నిర్వహించాలని కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పార్టీ కేంద్ర కార్యాలయానికి మేయర్, ఛైర్మన్ల పేర్లను మూడింటిని పంపాలని, ప్రాధాన్యత క్రమంలో పంపాలని కోరారు. అలాగే కౌన్సిలర్ పేర్లను కూడా పంపాలని తెలిపారు. ప్రతి కౌన్సిలర్, మేయర్ , చైర్మన్ స్థానిక స్థానానికి ముగ్గురు సమర్థులైన అభ్యర్థుల పేర్లను పరిశీలన కోసం తెలపాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో వారి రాజకీయ నేపథ్యం, పార్టీ కోసం వారు చేసిన సేవలు, క్షేత్రస్థాయిలో ప్రజాబలం మరియు నిజాయితీకి పెద్దపీట వేయాలని లోకేశ్ స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను కేవలం వ్యక్తిగత సిఫార్సులకే పరిమితం చేయకుండా, పార్టీ కార్యాలయాల స్థాయిలో అధికారికంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరగదని లోకేశ్ భావిస్తున్నారు.

#### ఎమ్మెల్యేలు నిర్ణయించిన వారే...

అయితే అభ్యర్థులను గెలిపించుకోవాలంటే ఎమ్మెల్యేలు తమకు అనుకూలురైన వారిని పోటీకి దింపి అవసరమైతే వారికి ఆర్థిక సాయాన్ని కూడా అందచేస్తారు. ఇలా పార్టీ కేంద్ర కార్యాలయం ఎంపిక చేస్తే ఎమ్మెల్యేలు ప్రచారానికే పరిమితమవుతారమోనన్న అనుమానం కూడా పార్టీ నాయకత్వంలో ఉంది. తమకు అనుకూలురైన వారైతే వచ్చే సాధారణ ఎన్నికల్లో తమకు కష్టపడి పనిచేస్తారని, అదే పార్టీ కేంద్ర నాయకత్వం ఎంపిక చేసిన వారయితే తమను ఎదిరించే అవకాశాలుంటాయన్న భావన కూడా ఎమ్మెల్యేల్లో ఉంది. ఎప్పుడైనా స్థానిక సంస్థలకు అభ్యర్థుల ఎంపిక ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే జరుగుతుంది. కానీ నారా లోకేశ్ నేడు ఆ పద్ధతిని పూర్తిగా మార్చేశారు. అయితే ఇది కూటమి అభ్యర్థుల ఎంపిక విజయానికి దోహదపడుతుందా? లేక ఇబ్బందులు ఎదురవుతాయా? అన్న ప్రశ్నలు కూడా లేవనెత్తుతున్నాయి. అక్టోబర్‌లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, వాయిదా పడతాయనే తప్పుడు ప్రచారాలను నమ్మకుండా నాయకులు, శ్రేణులు పూర్తిస్థాపనతో సిద్ధంగా ఉండాలని నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. మొత్తం మీద నారా లోకేశ్ నిర్ణయంతో ఎమ్మెల్యేలు తాము డమ్మీలమయ్యామన్న భావనలో ఉన్నారు.

### రష్యా సైన్యంలో చేరొద్దు.. అది చాలా ప్రమాదకరం!

## భారతీయులకు కేంద్రం తీవ్ర హెచ్చరిక

రష్యా సైన్యంలో చేరడం అత్యంత ప్రమాదకరమని, అటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని భారత ప్రభుత్వం తన పౌరులను మరోసారి గట్టిగా హెచ్చరించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో, ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రాణాలను పణంగా పెట్టవద్దని సూచించింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది.గత రెండేళ్లుగా హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, కొందరు భారతీయులు రష్యా సైన్యంలో చేరుతున్నట్లు నివేదికలు అందుతున్నాయని విదేశాంగ శాఖ పేర్కొంది. అధిక ఆదాయం వస్తుందన్న ఆశతో కొందరు స్వచ్ఛందంగా రష్యా సైన్యంలో చేరి, ఆ తర్వాత సమస్యలు ఎదురైనప్పుడు భారత ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తున్నారని వివరించింది. ఇది తీవ్ర ఆందోళన కలిగించే ధోరణి అని, ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఏమాత్రం ప్రోత్సహించబోదని స్పష్టం చేసింది.తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం కొందరు భారతీయులు తమ భారత పౌరసత్వాన్ని వదులుకుని, రష్యా పాస్‌పోర్ట్ పొంది మరీ అక్కడి సైన్యంలో చేరుతున్న ఉదంతాలు తమ దృష్టికి వచ్చాయని విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి చర్యల వల్ల తలెత్తే ప్రాణాపాయ పరిస్థితులను పౌరులు గమనించాలని హితవు పలికింది.అనధికారిక ఏజెంట్లు, కొన్ని సంస్థలు సైతం అక్రమంగా రిక్రూట్‌మెంట్లు చేస్తున్నాయని, ఇటువంటి ఉద్యోగ ఆఫర్ల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని పౌరులకు విజ్ఞప్తి చేసింది. రష్యా సైన్యంలో ఉన్న భారతీయుల భద్రతతో పాటు, వారిని త్వరగా స్వదేశానికి రప్పించేందుకు రష్యా ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు 139 మంది భారతీయులను సురక్షితంగా వెనక్కి రప్పించామని, మిగిలిన సుమారు రెండు డజన్ల మందిని కూడా రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని విదేశాంగ శాఖ వెల్లడించింది.

# నాడు విశాఖకు 'మణిహారం'...

# నేడు ప్రశ్నల సుడిగుండం!

ఇన్వెస్టిగేషన్ టీమ్, పెన్ పవర్ విశాఖపట్నం, సెప్టెంబర్ 30

ఒకప్పుడు చిన్న సముద్ర రేవు... కాలక్రమంలో దేశ వాణిజ్యానికి కీలక ద్వారం...విశాఖ నగర అభివృద్ధితో విడదీయలేని బంధం... వేలాది కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారం... అదే విశాఖపట్నం పోర్టు. 1933లో ప్రారంభమైన ఈ ఓడరేవు ప్రయాణం తొమ్మిది దశాబ్దాలు దాటింది. నౌకలు వచ్చాయి... సరకు దిగింది... పరిశ్రమలు పెరిగాయి... ఉపాధి విస్తరించింది... విశాఖ నగర ఆర్థిక స్వరూపమే మారిపోయింది. ఇనుప ఖనిజం నుంచి బొగ్గు వరకు... ముడి చమురు నుంచి పెట్రోలియం ఉత్పత్తుల వరకు... ఎరువుల నుంచి ఇతర భారీ సరకు వరకు... సముద్రం నుంచి దేశ పారిశ్రామిక వ్యవస్థకు సరకు చేరే ప్రధాన ద్వారాల్లో విశాఖ పోర్టు తనదైన స్థానం సంపాదించుకుంది. అందుకే విశాఖకు పోర్టు అంటే కేవలం ఓడలు వచ్చిపోయే ప్రదేశం కాదు. అది ఉపాధి... అది వాణిజ్యం...అది పరిశ్రమ... అది నగర ఆర్థిక జీవనాడిలో ఒక భాగం.

**కానీ...**

ఇంతటి చరిత్ర కలిగిన సంస్థలో పరిపాలన, కమర్షియల్ నిర్ణయాలు, ఉద్యోగ వ్యవస్థపై ఇప్పుడు కొన్ని తీవ్రమైన ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఆ ప్రశ్నలకు సమాధానం వ్యక్తుల మాటల్లో కాదు. రికార్డుల్లో కనిపించాలి. అసలు పోర్టు ఎవరిది?..ముందుగా ఒక విషయం స్పష్టం... విశాఖపట్నం పోర్టు ఏ వ్యక్తికో, ఏ అధికారికో చెందిన ప్రైవేట్ సంస్థ కాదు... ఇది కేంద్ర ప్రభుత్వ వ్యవస్థలోని మేజర్ పోర్ట్ అథారిటీ... మరి అలాంటి సంస్థలో... వ్యవస్థ కంటే వ్యక్తులు బలంగా మారుతున్నారన్న ఆరోపణలు ఎందుకు వినిపిస్తున్నాయి? అధికారిక నిర్ణయాలు నిర్దేశిత విధానంలోనే జరుగుతున్నాయా? లేక కొందరు అధికారుల విచక్షణకు అసాధారణ ప్రాధాన్యం ఏర్పడిందా? ఫైల్‌లో ఉన్న నిబంధనే తుది మాటా? లేక ఫైల్ పట్టుకున్న వ్యక్తే తుది మాటగా మారుతున్నారా?

**ఇదే 'పెన్ పవర్' పరిశీలనలో మొదటి ప్రశ్న.**

రూల్ బుక్ నడుస్తోందా? వ్యక్తుల మాట నడుస్తోందా? ప్రభుత్వ వ్యవస్థలో ప్రతి నిర్ణయానికీ ఒక ప్రక్రియ ఉండాలి. ఎవరు ప్రతిపాదించారు? ఎవరు పరిశీలించారు? ఎవరు సిఫారసు చేశారు? ఎవరు ఆమోదించారు? ఏ నిబంధన కింద ఆమోదించారు? ఆ నిర్ణయానికి సంబంధించిన రికార్డు ఎక్కడుంది? ఇవన్నీ సమాధానం చెప్పగలిగితేనే పరిపాలనపై నమ్మకం నిలుస్తుంది. అందుకే విశాఖ పోర్టులో కమర్షియల్ వ్యవహారాలకు సంబంధించిన నిర్ణయాలను కూడా ఇదే కొలమానంతో చూడాల్సి ఉంది. ఒకే రకమైన వ్యవహారంలో అన్ని కంపెనీలకూ ఒకే విధానం అమలవుతోందా? ఫైళ్ల పరిష్కారంలో అనవసర ఆలస్యాలు ఉన్నాయా? ఉంటే వాటికి రికార్డుల్లో కారణాలు నమోదు చేస్తున్నారా? ఎవరి సిఫారసుతో ఏ నిర్ణయం తీసుకున్నారన్నది స్పష్టంగా కనిపిస్తుందా? ఇవి ఆరోపణలు కావు. పారదర్శక పరిపాలనలో సమాధానం ఉండాల్సిన ప్రశ్నలు.

**కిందిస్థాయి ఉద్యోగుల గొంతు ఎక్కడ?**

పోర్టు అంటే కేవలం చైర్‌పర్సన్ కార్యాలయం కాదు. కేవలం ఉన్నతాధికారుల ఏసీ గదులు కాదు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగి నుంచి కార్యాలయంలో ఫైల్ నిర్వహించే సిబ్బంది వరకు --- వేల చేతుల సమిష్టి శ్రమతోనే వ్యవస్థ ముందుకు సాగుతుంది. అయితే... కిందిస్థాయి ఉద్యోగి పైఅధికారి నిర్ణయాన్ని ప్రశ్నించగలడా? నిబంధనలకు విరుద్ధంగా ఉందని భావించిన అంశంపై అభ్యంతరం నమోదు చేయగలడా? లేక ప్రశ్నిస్తే బదిలీ, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురవుతాయన్న భయం ఉందా? కొంతమంది ఉద్యోగుల నుంచి వినిపిస్తున్న 'బాసిజం', ఒత్తిళ్ల ఆరోపణల్లో వాస్తవం ఎంత? ఇక్కడ కూడా మాటలు కాదు... ఫిర్యాదులు, విజిలెన్స్ రికార్డులు, పరిపాలనా ఉత్తర్వులు, బదిలీ పత్రాలు, శాఖాపరమైన రికార్డులే నిజాన్ని తేల్చాలి.

**కమర్షియల్ విభాగం... అసలు కథ ఇక్కడే మొదలవుతోందా?**

ఒక భారీ కార్గో నౌక విశాఖ సముద్ర జలాల్లోకి వస్తోంది అనుకుందాం. అది పోర్టుకు రావడానికి ముందే ఒక పరిపాలనా ప్రక్రియ మొదలవుతుంది. నౌక వివరాలు... కార్గో వివరాలు...బెర్త్ లభ్యత...హ్యాండ్లింగ్ ఏర్పాట్లు... షిప్పింగ్ ఏజెంట్ వ్యవహారాలు... కమర్షియల్ అంశాలు... ఇలా అనేక స్థాయిల్లో నిర్ణయాలు ఉంటాయి.

**మరి ఈ నిర్ణయాల గొలుసులో ఎవరి పాత్ర ఎంత?**

అక్కడే అసలు కథ ఉంది. ఒక ఫైలు ఎక్కడ మొదలవుతోంది? ఎన్ని టేబుళ్లు దాటుతోంది? ఎవరు వ్యాఖ్యలు రాస్తున్నారు? ఎవరు సిఫారసు చేస్తున్నారు? చివరకు నిర్ణయం ఎవరు తీసుకుంటున్నారు? అధికారికంగా ఒకరికి ఉన్న అధికారం ఎంత? ఆచరణలో వారి ప్రభావం ఎంత? ఈ రెండింటి మధ్య వ్యత్యాసం ఉందా?

బెర్త్ కేటాయింపు... ఎవరి నిర్ణయం?

పోర్టులో బెర్త్ అంటే వ్యాపారపరంగా అత్యంత కీలకమైన అంశం. నౌక వేచి ఉండే ప్రతి గంటకూ ఆర్థిక విలువ ఉంటుంది. అందువల్ల బెర్త్ కేటాయింపులో పారదర్శకత అత్యంత కీలకం. ఏ నౌకకు ఎప్పుడు బెర్త్ ఇచ్చారు? దానికి ముందు ఎన్ని నౌకలు వేచి ఉన్నాయి? ప్రాధాన్యత నిర్ణయించడానికి ఉపయోగించిన ప్రమాణాలేమిటి?ఏదైనా నౌకకు ప్రాధాన్యత ఇచ్చినట్లయితే దానికి రికార్డుల్లో కారణముందా? ఈ వివరాలను తేదీలు, సమయాలు, నౌకల వారీగా పరిశీలిస్తే చాలా ప్రశ్నలకు సమాధానాలు దొరుకుతాయి.

**కంపెనీ మారితే నిబంధన మారుతుందా?**

ఇది మరో కీలకమైన ప్రశ్న. ఒకే తరహా కార్గో... ఒకే తరహా పరిస్థితులు... వేర్వేరు కంపెనీలు. అప్పుడు నిర్ణయాలు కూడా ఒకే విధంగా ఉంటున్నాయా? లేక ఒక కంపెనీ ఫైలు వేగంగా కదిలి మరో కంపెనీ ఫైలు ఆలస్యమవుతోందా? అలా జరిగితే కారణం ఏమిటి? సాంకేతిక సమస్యా? పత్రాల లోపమా? బెర్త్ అందుబాటులో లేకపోవడమా? లేక మరేదైనా కారణమా? ఫైల్ నోటింగ్స్ ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగలవు.

**'ప్రైవేట్ సామ్రాజ్యం' అన్న ఆరోపణ ఎందుకు?**

కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఒక మేజర్ పోర్టును "కొంతమంది అధికారుల ప్రైవేట్ సామ్రాజ్యం"గా అభివర్ణించడం చాలా తీవ్రమైన ఆరోపణ. అందుకే దానిని నినాదంగా వదిలేయడం కాదు... పరీక్షించాలి. ఒక అధికారి తనకు చట్టబద్ధంగా ఉన్న అధికార పరిధిలోనే పనిచేస్తున్నారా? లేక అధికార పరిధిని మించి నిర్ణయాలపై ప్రభావం చూపుతున్నారా? ఒక వ్యక్తి లేకుండా ఫైలు ముందుకు కదలదన్న పరిస్థితి నిజంగా ఉందా? అలా ఉంటే దానికి రికార్డు ఆధారం ఏమిటి? లేక ఇవన్నీ అసంతృప్తితో వస్తున్న ఆరోపణలేనా? రెండు అవకాశాలనూ సమానంగా రికార్డుల ముందు నిలబెట్టాల్సిందే.

**విజిలెన్స్ ఏం చెబుతోంది?**

ఇంతటి ప్రశ్నలు వినిపిస్తున్నప్పుడు మరో కీలక అంశం విజిలెన్స్. కమర్షియల్ వ్యవహారాలపై గతంలో ఫిర్యాదులు వచ్చాయా? ఏ అధికారిపైనైనా లిఖితపూర్వక ఫిర్యాదులు నమోదయ్యాయా? వాటిపై ప్రాథమిక పరిశీలన జరిగిందా? ముగిసిన ఫిర్యాదుల ఫలితం ఏమిటి? పెండింగ్‌లో ఉన్నవి ఎన్ని? ఫిర్యాదులు లేకపోతే --- ఆరోపణలకు మూలం ఏమిటి? ఇవన్నీ తెలుసుకోవాల్సిన అంశాలే.

పెన్ పవర్ ఎవరికీ ముందే తీర్పు ఇవ్వడం లేదు, ఈ కథనంలో అత్యంత ముఖ్యమైన అంశం ఇదే. ఏ అధికారినీ ముందుగానే దోషిగా ప్రకటించడం 'పెన్ పవర్' లక్ష్యం కాదు. అదే సమయంలో ఒక ప్రభుత్వ సంస్థలో పరిపాలన, కమర్షియల్ నిర్ణయాలు, ఉద్యోగులపై ఒత్తిళ్లు లేదా వ్యక్తిగత ప్రభావం గురించి ప్రశ్నలు తలెత్తినప్పుడు వాటిని పట్టించుకోకుండా వదిలేయడం కూడా జర్నలిజం కాదు. ఆరోపణ వస్తే ప్రశ్నిస్తాం. సమాధానం కోరుతాం. రికార్డు వెతుకుతాం. రెండు వైపుల వాదన తీసుకుంటాం. ఆ తర్వాత వాస్తవాన్ని పాఠకుడి ముందుంచుతాం.

**అదే ఈ గ్రౌండ్ రిపోర్ట్ ఉద్దేశం.**

93 ఏళ్ల ప్రతిష్ఠ...ఒక్కరి సొత్తు కాదు! విశాఖ పోర్టు ప్రతిష్ఠ ఏ ఒక్క అధికారి కంటే పెద్దది. ఏ ఒక్క విభాగం కంటే పెద్దది. ఏ ఒక్క షిప్పింగ్ కంపెనీ కంటే పెద్దది. ఎందుకంటే ఇది ప్రజా వ్యవస్థ. దేశ వాణిజ్య ప్రయోజనాలతో ముడిపడిన సంస్థ. అందుకే ఆరోపణలు అవాస్తవమైతే వాటిని రికార్డులతో ఖండించాలి. నిజమైతే బాధ్యులపై చర్య తీసుకోవాలి. కానీ... మౌనం మాత్రం సమాధానం కాదు.

'పెన్ పవర్' అడుగుతున్న ప్రశ్నలు

విశాఖ పోర్టులో వ్యవస్థ బలంగా ఉందా?.. వ్యక్తులు బలంగా ఉన్నారా? రూల్ బుక్ నడుస్తోందా?.. కొందరి మాటే రూల్‌గా మారుతోందా? కమర్షియల్ నిర్ణయాల్లో అందరికీ సమాన అవకాశముందా? బెర్త్ కేటాయింపులో ప్రతి నిర్ణయానికీ రికార్డు ఆధారం ఉందా? కిందిస్థాయి ఉద్యోగులు స్వేచ్ఛగా తమ అభిప్రాయం చెప్పగలుగుతున్నారా?విజిలెన్స్‌కు అందిన ఫిర్యాదులు ఏమయ్యాయి? కమర్షియల్ ఫైళ్లను బయటపెడితే కనిపించేది పారదర్శకతా?.. లేక ఇప్పటివరకు బయటకు రాని మరో కథా? సమాధానాలు ఊహల్లో వద్దు. రికార్డుల్లో కావాలి.

**అందుకే... మొదలైంది 'పెన్ పవర్' గ్రౌండ్ రిపోర్ట్!**
**ఎపిసోడ్--2లో...**
**"కమర్షియల్‌లో ఎవరి మాట నడుస్తోంది?"**
**నౌక రాక నుంచి బెర్త్ కేటాయింపు వరకు...**
**కార్గో హ్యాండ్లింగ్ నుంచి కమర్షియల్ నిర్ణయాల వరకు...**
**ఫైలు ఎవరి టేబుల్‌పైకి వెళ్తుంది?**
**ఎవరు సిఫారసు చేస్తారు?**
**తుది నిర్ణయం ఎవరిది?**
**రికార్డులు ఏం చెబుతున్నాయి?**
**చదువుతూనే ఉండండి పెన్ పవర్ తెలుగు, హిందీ మరియు ఇంగ్లీష్ దిన పత్రికలు**

**ఈ కథనాలపై మీ వద్ద ఆధారాలు/ అభ్యాంతరాలు ఉంటే నేరుగా ఈ నెంబర్ లో కాంటాక్ట్ చేయండి : 9059465965 ,** mail id : editorpenpower@gmail.com

## 'బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం'.. జగన్ మౌనంపై మంత్రి నిమ్మల ప్రశ్నలు

- మొదటి పేజి తరువాయి

నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. వివేకా హత్యతో అంతిమంగా లబ్ధి పొందింది జగన్, ఆయన కుటుంబ సభ్యులు, అవినాష్‌రెడ్డి అని సునీల్ యాదవ్ చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు.మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిమ్మల మాట్లాడారు. సునీల్ యాదవ్ కోర్టులో తనకు ప్రాణహాని ఉందని చెప్పినా తాడేపల్లి ప్యాలెస్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తనను కాకుండా అంతిమ లబ్ధిదారులైన జగన్, అవినాష్‌రెడ్డి కుటుంబ సభ్యులను విచారిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని సునీల్ చెప్పినట్లు తెలిపారు.

వివేకా హత్య కేసుతో సంబంధం ఉన్న పలువురు కీలక వ్యక్తులు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడంపైనా మంత్రి ప్రశ్నలు లేవనెత్తారు. కసనూరు శ్రీనివాస్‌రెడ్డి, ఈసీ గంగిరెడ్డి, కువైట్ గంగాధర్‌రెడ్డి, డ్రైవర్ నారాయణ, వైఎస్ అభిషేక్‌రెడ్డి, వాచ్‌మెన్ రంగయ్య తదితరుల మరణాలపై సమాధానాలు రావాల్సి ఉందన్నారు.హత్యకు రూ.40 కోట్ల సుపారీ ఇచ్చినట్లు వచ్చిన అంశాన్ని కూడా నిమ్మల ప్రస్తావించారు. అంత పెద్ద మొత్తాన్ని ఇచ్చే ఆర్థిక సామర్థ్యం ఎర్ర గంగిరెడ్డి, శివశంకర్‌రెడ్డికి లేదని.. రాజకీయంగా లబ్ధి పొందిన జగన్ కుటుంబానికే ఆ సామర్థ్యం ఉందని ఆరోపించారు. సుపారీకి సంబంధించిన నగదులో రూ.40 లక్షలను ఈడీ అటాచ్ చేసిందని చెప్పారు. హత్య జరిగిన రోజు తెల్లవారుజామునే వివేకానందరెడ్డి చనిపోయిన విషయం జగన్‌కు తెలిసినా.. సాయంత్రం వరకు పులివెందుల వెళ్లకుండా హైదరాబాద్‌లో ఎందుకు ఉన్నారని మంత్రి ప్రశ్నించారు. నాటి ముఖ్య సలహాదారు అజయ్ కల్లాం సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఘటనాస్థలంలో రక్తపు మరకలను తొలగించి, గుండెపోటుగా ప్రచారం చేయడం ద్వారా ఆధారాలను మార్చేందుకు ప్రయత్నించారని నిమ్మల ఆరోపించారు. గతంలో సీబీఐ దర్యాప్తు కోరిన జగన్.. ముఖ్యమంత్రి అయ్యాక విచారణను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు.దస్తగిరి, సునీల్ యాదవ్ వాంగ్మూలాలు, దర్యాప్తు సంస్థల నివేదికలు, గూగుల్ టేక్అవుట్ ఆధారాలు, ఈడీ అటాచ్‌మెంట్లు కేసులో కీలకంగా ఉన్నాయని మంత్రి అన్నారు. నిందితులు తనపై ఆరోపణలు చేస్తున్నా జగన్ స్పందించకపోవడం ప్రజల్లో అనుమానాలు పెంచుతోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా వివేకా హత్యపై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని నిమ్మల డిమాండ్ చేశారు.

## తిరుపతి నుంచి వారణాసికి 25 బైక్‌లు.. టీడీపీ నేతల సేవా సంకల్ప యాత్ర!

- మొదటి పేజి తరువాయి

ఆయన ప్రారంభించారు. 25 మంది బైక్ రైడర్లు ఈ యాత్రలో పాల్గొంటున్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ఆదేశాలు, మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు టీడీపీ విద్యార్థి విభాగం (టీఎన్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఈ యాత్ర నిర్వహిస్తున్నారు.తిరుపతిలోని అలిపిరి నుంచి శ్రీవారి ఆశీస్సులతో ప్రారంభమైన ఈ యాత్ర.. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ మీదుగా సాగనుంది. సుమారు ఎనిమిది రోజుల పాటు కొనసాగి అక్టోబర్ 8న వారణాసికి చేరుకోనుంది. ఆయా రాష్ట్రాల్లో భాజపా నాయకులు యాత్రకు స్వాగతం పలకనున్నారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు, యువ నేతలు కూడా ఇందులో పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో నిబద్ధతతో పనిచేసే నాయకత్వానికి నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు నిదర్శనమని అన్నారు. సమాజ నిర్మాణం, ప్రజా సేవ కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు.అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడుల ఆకర్షణకు కృషి చేస్తున్నామని పల్లా తెలిపారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యమని చెప్పారు. మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను గుర్తిస్తూ నిర్వహిస్తున్న ఈ యాత్రలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. యాత్రలో పాల్గొంటున్న బైక్ రైడర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

## మోదీ-ట్రంప్ ఫోన్ కాల్.. వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు

- మొదటి పేజి తరువాయి

చర్చించారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నేతలు పునరుద్ఘాటించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. అలాగే భవిష్యత్తులోనూ పరస్పరం సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది.భారత్-అమెరికా సంబంధాల్లో వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల వంటి రంగాలు ముఖ్యమైనవిగా కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య సహకారం కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం సమగ్ర ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లో లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియా-యూఎస్ ట్రేడ్ ఫెసిలిటేషన్ పోర్టల్ పేర్కొంటోంది. గతంలోనూ మోదీ, ట్రంప్ పలుమార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో జీ7 సదస్సు సందర్భంగా ఇద్దరూ భేటీ అయి భారత్-అమెరికా సంబంధాలపై చర్చించినట్లు విదేశాంగ శాఖకు సంబంధించిన వివరాలను ఉటంకిస్తూ తాజా నివేదికలు తెలిపాయి.

## మహిళలకు ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

- మొదటి పేజి తరువాయి

జిల్లాలో లబ్ధిదారులకు సగటున 130 గజాల స్థలానికి పట్టాలు అందించినట్లు చెప్పారు. ఇది పేదల ఆత్మగౌరవానికి కట్టబెట్టిన పట్టాభిషేకమని, వారి చిరకాల వాంఛను నెరవేర్చామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో డబుల్ ఇంజన్ సర్కార్ ఇప్పుడు జెట్ స్పీడ్‌తో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తోందని చంద్రబాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని, కూటమి ప్రభుత్వం ప్రతీ పేదవాడికి న్యాయం చేసేందుకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు విశాఖ, మంగళగిరి, విజయవాడ కార్యక్రమాలతో కలిపి సుమారు 60,000 పట్టాలు పంపిణీ చేశామని, వాటి విలువ సుమారు రూ.52,000 కోట్లు ఉంటుందని వివరించారు. లబ్ధిదారులు ఈ ఆస్తిని అమ్ముకోవద్దని, భవిష్యత్ కోసం కాపాడుకోవాలని సూచించారు.మహిళల కోసం 'స్త్రీ శక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో ఏసీ బస్సులను కూడా కొనుగోలు చేసి వాటిలోనూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

## విమానాన్ని కూల్చివేసేందుకు యత్నించాడు

- మొదటి పేజి తరువాయి

అసమాన ధైర్యసాహసాలు, సమయస్ఫూర్తి ప్రదర్శించి.. ఎంతోమంది ప్రాణాలను కాపాడారని, వారికి సెల్యూట్ చేస్తున్నట్లు నెతన్యాహు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాడికి పాల్పడిన పైలట్‌ను సౌదీ అరేబియా పోలీసులు అరెస్టు చేశారని వెల్లడించారు. దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌కు బయల్దేరిన ఫ్లైదుబాయ్ విమానంలో కెప్టెన్‌పై కో-పైలట్ కత్తితో దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే.

# నేడు శాసన సభ్యులు ముత్తుముల రాచర్లలో పర్యటన



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గురువారం నాడు రాచర్ల మండలంలో పర్యటించనున్నారు. అక్టోబర్ 01 యడవల్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొంటారు. వి బి -జి రామ్ జి పల్లె పండుగ 3.0 నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 08:30 గంటలకు యడవల్లి లోరూ.75.00లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ ఉదయం 09:30 గంటలకు సత్యవోలు లో రూ.250 లక్షలతో భూమిపూజ ఉదయం 10:30 గంటలకు కాల్వపల్లి రూ.100.00 లక్షలతో భూమిపూజ ఉదయం 11:30 గంటలకు జె పి చెరువ రూ.125.00 లక్షలతో బి టి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ సాయంత్రం 04:00 గంటలకు ఎమ్మెల్యే కార్యాలయంలో నివాసం ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ కార్యక్రమలో పాల్గొనసున్నారని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

పెన్ పవర్
మార్కాపురం - ప్రకాశం

# ఒంగోలు గిత్తల రాజసంతో మైమరిచిన ప్రకాశం సీమ

**కన్నులపండువగా 'ఒంగోలు ఉత్సవం' భారీ ర్యాలీ!**

**100 జతలతో ఒంగోలు జాతి గిత్తల ఘన ప్రదర్శన**

**జనసంద్రంగా మారిన ప్రకాశం సీమ!**

**కన్నులపండువగా 'ఒంగోలు గిత్తల' మహోత్సవం!**









**ఒంగోలు టౌన్, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 వసంతాలు పూర్తయిన చారిత్రాత్మక శుభసందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'ఒంగోలు ఉత్సవం' నగరంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పండుగ వాతావరణాన్ని నింపింది. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం ఒంగోలు వీధుల్లో కన్నులపండువగా సాగిన 'ఒంగోలు గిత్తల భారీ ర్యాలీ' పౌరుషానికి, తెలుగువారి సంస్కృతికి అద్దం పట్టింది. నగరంలోని మినీ స్టేడియం వద్ద ఘనంగా ప్రారంభమైన ఈ శోభాయాత్ర అద్దంకి బస్టాండ్ సెంటర్ వరకు అత్యంత వైభవంగా సాగింది. ఒంగోలు నగర చరిత్రలోనే కాకుండా ప్రకాశం జిల్లా సాంస్కృతిక చరిత్రలోనే ఇది ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోయేలా వేడుకలు జరిగాయి. ?తెలుగు నేల గర్వించదగ్గ ఒంగోలు జాతి విశిష్టతను చాటిచెబుతూ ఏకంగా 100 జతల ఎద్దులు ఈ ర్యాలీలో ఊరేగాయి. కాడికి కట్టిన ఒంగోలు గిత్తల కట్టుదిట్టమైన శారీరక సౌందర్యం, మెడలో మెరిసే గజ్జెల రవళులు, శబ్దించే గంటల నాదాలు నగర ప్రజలను ఎంతగానో పులకింపజేశాయి. మినీ స్టేడియం నుంచి అద్దంకి బస్టాండ్ వరకు దారి పొడవునా విద్యుత్ కాంతుల వెలుగులు, రంగురంగుల తోరణాలు, పూల అలంకరణలతో ఒంగోలు నగరం అంగరంగ వైభవంగా మారి అచ్చమైన పల్లెటూరి పండగ శోభను సంతరించుకుంది. గిత్తల రాజసాన్ని, వాటి నడకలోని అందాలను చూసిన జనం ఆనందంతో మురిసిపోయారు. ??మన ప్రసిద్ధ ఒంగోలు గిత్తల సౌందర్యాన్ని చూసేందుకు ఒంగోలు నగరవాసులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన వేలాదిమంది ప్రజలతో వీధులన్నీ జనసంద్రంగా మారాయి. దారి పొడవునా పూల వర్షం కురిపిస్తూ, చప్పట్లు, హర్షధ్వానాలతో ప్రజలు ఈ ఘట్టాన్ని తిలకించారు. మున్సిపాలిటీ 150 ఏళ్ల పండుగ వేళ సాగిన ఈ చారిత్రాత్మక ఎద్దుల ఊరేగింపు ప్రతి ఒక్కరి హృదయాల్లో చెరగని మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుంది. గిత్తల రాజసానికి పురస్కారాల నీరాజనం -- విజేతలకు ఘనంగా ప్రైజ్ మనీ, బహుమతుల ప్రదానం! ప్రదర్శనలో విశేషంగా ఆకట్టుకుని విజేతలుగా నిలిచిన గిత్తల యజమానులు, లింగారెడ్డి .శ్రీకాంత్ రెడ్డి(50,000), రాయపాటి.విశ్వేశ్వర రావు(40,000) లకు నగదు పురస్కారాలు (ప్రైజ్ మనీ), ప్రత్యేక బహుమతులను అందించి అభినందించారు. మన ప్రాంతీయ సాంప్రదాయాన్ని, పశు సంపదను కాపాడుకుంటూ వస్తున్న రైతు సోదరులను, గిత్తల యజమానులను ఈ సందర్భంగా కొనియాడారు.

**ఎద్దుల బండ్లపై ప్రజాప్రతినిధులు, అధికారుల ఊరేగింపు:** ఈ అపూర్వ ఘట్టంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా. శ్రీ బాల వీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,

జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు,పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య యాదవ్ , గొట్టిపాటి లక్ష్మి,తదితర ప్రముఖులు ఎద్దుల బండ్లపై ప్రయాణించి ఉత్సవ శోభను ద్విగుణీకృతం చేశారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు సిబ్బంది నిర్లక్ష్యం

**టాయిలెట్స్ కొరకు బస్సు దిగిన ప్రయాణికున్ని అర్ధరాత్రి రోడ్డుపై వదిలేసి వెళ్లిపోయిన బస్సు**

**అటవీ ప్రాంతం, నిర్మానుష్య ప్రదేశంలో దాదాపు 20 నిమిషాల పాటు తీవ్ర భయాందోళన గురైన ప్రయాణికుడు**






ట్రావెల్స్ బస్సు
డోర్ వెనుక భాగం
ఊడి పడిన హేండిల్

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

కడప జిల్లా పోరుమామిళ్ల నుంచి కొమరోలు మీదుగా హైదరాబాద్ కు రాకపోకలు సాగిస్తున్న ఒక ట్రావెల్స్ బస్సు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఒక ప్రయాణికుడు దాదాపు 20 నిమిషాల పాటు అటవీ ప్రాంతంలో, నిర్మానుష్య ప్రదేశంలో రోడ్డు పై ఒంటరిగా అర్ధరాత్రి వేళ తీవ్ర భయాందోళనతో గడిపిన సంఘటన వెలుగు చూసింది. వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల నుంచి హైదరాబాదుకు కొమరోలు మీదుగా నిత్యం ఐదారు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి రాత్రి 8 గంటల సమయంలో కొమరోలు మీదుగా బయలుదేరిన బస్సులు హైదరాబాద్ కు చేరి మరుసటి రోజు రాత్రి 10 గంటలకు సమయంలో హైదరాబాదులో బయలుదేరి కొమరోలు మీదుగా పోరుమామిళ్ళకు చేరుతుంటాయి.అయితే మంగళవారం రాత్రి హైదరాబాదు నుంచి బయలుదేరిన ఒక నాన్ ఎసి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో గిద్దలూరు కు వచ్చేందుకు ఒక ప్రయాణికుడు తన బంధువుతో కలిసి ఎక్కాడు. మార్గమధ్యంలోని ఎర్రగొండపాలెం కు దాదాపు 40,50 కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో అర్ధరాత్రి దాటిన తర్వాత టాయిలెట్స్ కోసం బస్సు నిలపగా, తోటి ప్రయాణిక తో పాటు ఆ ప్రయాణికుడు తాను టాయిలెట్ కి వెళ్తున్నానని డ్రైవర్ సహాయకునికి భుజం తట్టి చెప్పి బస్సు దిగి బస్సు వెనుకకు వెళ్ళాడు. అయితే ఆ ప్రయాణికుడు టాయిలెట్ కార్యక్రమంలో ఉండగానే బస్సు బయలుదేరింది. అప్పుడు ఎంత కేకలు వేస్తున్నప్పటికీ బస్సు ఆపలేదు. బస్సులో తాను లేనట్టుగా గుర్తించి కొద్ది దూరం వెళ్ళిన తర్వాత నైనా బస్సు ఆపి తనకు సమాచారం ఇస్తారని ఆశ ఎదురు చూశాడు. అయితే బస్సు వేగాన్ని పెంచుకుంటూ ముందు సాగిపోయింది. దీనితో ఆ ప్రయాణికుడు అర్ధరాత్రి వేళ అటవీ ప్రాంతంలో, నిర్మానుష ప్రదేశంలో రోడ్డుపై రోడ్డుపై ఒంటరిగా భయాందోళనతో కాలం గడపవలసి వచ్చింది. బస్సు సిబ్బందికి ఫోన్ చేయాలని ప్రయత్నించినప్పటికీ ఫోన్ కనెక్ట్ కాకపోవడంతో,చివరికి బస్సులో ఉన్న తన స్నేహితునికి అతి కష్టం మీద సమాచారం అందించాడు. అప్పటికే బస్సు దాదాపు పది కిలోమీటర్ల పైగా వెళ్ళిపోయింది. నిద్రలో ఉన్న ప్రయాణికుని స్నేహితులు డోర్ తీసి డ్రైవర్ సమాచారం అందించేందుకు ప్రయత్నం చేయగా డోర్ కు లోపల వైపు ఉన్న హ్యాండిల్ డోర్ నుంచి విడిపోయి కిందపడి ఉన్నది. దీనితో డోర్ తెరుచుకోలేదు. దీనితో అతను డోర్ ను గట్టిగా కొడుతూ డోర్ తెరవమని కేకలు వేశాడు. ఆ కేకలు విన్న డ్రైవర్ డోర్ తెలవమని తన సహాయకునికి చెప్పాడు. ప్రయాణికుని స్నేహితుడు ఇచ్చిన సమాచారం మేరకు కంగారు పడిన డ్రైవర్ సహాయకునిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బస్సును రివర్స్ చేసి ప్రయాణికుడు బస్సు దిగిన ప్రదేశానికి తీసుకెళ్లాడు. దీనితో ప్రయాణికుడు ఊపిరి పీల్చుకొని తిరిగి బస్సు ఎక్కి తన ప్రయాణాన్ని కొనసాగించాడు. అటవీ ప్రాంతం కావడంతో అర్ధరాత్రి వేళ క్రూర మృగాలు ఆ ప్రాంతంలో సంచరిస్తుంటాయని బస్సులోని ప్రయాణికులు చెప్పటంతో ఆ ప్రయాణికుడు మరింత భయాందోళనకు గురయ్యాడు .కేవలం బస్సు సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే తాను తీవ్ర మానసిక ఆందోళనకు, భయాందోళనకు గురికావాల్సి వచ్చిందని ఆ ప్రయాణికుడు వాపోయాడు. సాధారణంగా ఆ ప్రాంతంలో ఫోన్ సిగ్నల్స్ సరిగా ఉండవు. అర్ధరాత్రి సమయం కావడంతో ఆ దారిని వెళ్లే వాహనాలను నిలిపేందుకు చేసిన ప్రయత్నం ఫలించలేదు . అయితే అర్ధరాత్రి తరువాత రెండు గంటల సమయంలో ఒంటరిగా రోడ్డుపై ఉన్న ప్రయాణికున్ని అనుమానించిన వాహనాలు నిలపకుండా వెళ్లిపో సాగాయని అతడు తెలిపాడు. సకాలంలో తన స్నేహితుడు తన ఫోన్కు స్పందించకపోయి ఉంటే ఆ పరిస్థితి ఏమిటి అని అతడు ఆందోళన వ్యక్తం చేశాడు. సాధారణంగా టాయిలెట్స్ కోసం బస్సు నిలిపిన సమయంలో తిరిగి ప్రయాణికులు అందరూ బస్సులో ఎక్కారా? లేదా? అని చూసుకోవలసిన బాధ్యత బస్సుసిబ్బందిపై ఉంటుంది. బస్సు బయలుదేరే ముందు బస్సులో లైట్లు వేసి ప్రతి సీటును పరిశీలించి ప్రయాణికులు అందరూ వచ్చారా లేదా అని నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.అంతేకాక బస్సు దిగి బస్సు బయలుదేరుతున్నది అంటూ గట్టిగా అరచిన తర్వాత, కొద్దిసేపు హారన్ మోగించిన తర్వాతనే బస్సు ను బయలుదేరమని డ్రైవర్ కు సంకేతం ఇవ్వాలి. మహిళా ప్రయాణికులు టాయిలెట్స్ కోసం బస్సు నిలిపిన ప్రదేశానికి మరికొద్ది దూరంలో చెట్లపొదలచాటుకు వెళుతుంటారు. అంతేకాక తమ వద్ద ఉన్న సెల్ ఫోన్ ను బస్సు సీట్లో లేదా తన బ్యాగులో ఉంచి మహిళా ప్రయాణికులు టాయిలెట్ల కోసం వెళుతూ ఉండటం సహజంగా జరుగుతూ ఉంటుంది. అలాంటి సమయంలో ప్రయాణికులందరూ బస్సులో ఎక్కేరా లేదా అని చూసుకోకుండా బస్సు బయలుదేరితే రోడ్డుపై రాత్రివేళ అటవీ ప్రాంతంలో ఒంటరిగా నిలిచిపోయే మహిళల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు లే టాయిలెట్స్ కోసం బస్టాండుల్లో ఆగి బయలుదేరే ముందు కండక్టర్ బస్సులో ఉండవలసిన ప్రయాణికులు అందరూ ఉన్నారో లేదో నిర్ధారించుకున్న తర్వాతనే డ్రైవర్ కు రైట్ చెబుతాడు. అలాంటిది ప్రైవేట్ బస్సుల సిబ్బంది ఇంకెంత జాగ్రత్తగా ఉండాలా? అంటూ మంగళవారం అర్ధరాత్రి తరువాత జరిగిన సంఘటనతో ప్రైవేట్ ట్రావెల్ బస్సులోని ప్రయాణికులు ముఖ్యంగా మహిళా ప్రయాణికులు బస్సు సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కావున ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు యజమానులు ప్రయాణికుల భద్రత, సురక్షితమైన ప్రయాణం కోసం గట్టి చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒక ప్రయాణికుడు రాత్రి వేళ రోడ్డుపై ఒంటరిగా తీవ్ర భయాందోళన కు గురి అగుటకు బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తమ జాగ్రత్తలు తీసుకోవాలని ప్రయాణికులు ట్రావెల్స్ బస్సుల యజమానులకు సూచనలు సలహాలు ఇచ్చారు.

# ఒంగోలులో ఇరుముడి సినిమా తరహాలో వెలుగు చూసిన బాలిక సంఘటన

*మానవ మృగం బందీలో ఉండి తెలివిగా బంధువులకు ఇచ్చిన సమాచారం తో బయట పడ్డ విద్యార్థినులు.*

*హుటాహుటిన రంగంలో కి దిగిన పోలీస్, రెవెన్యూ యంత్రాంగం*

*ఇలాంటి మానవ మృగాల పై పోక్సో కేసు నమోదు చేసి శిక్షించాలని కోరుకున్న ప్రజలు*




**జరుగుమల్లి, సెప్టెంబర్ 30,పెన్ పవర్**

కూటమి ప్రభుత్వం లో రోజు రోజు కి బాలికల పై అత్యాచార వేధింపుల సంఘటనలు నిత్యకృత్యం అయ్యాయి అని చెప్పడానికి కొండపి నియోజకవర్గం లో చోటు చేసుకున్న సంఘటనలు నిదర్శనం గా ఉన్నాయి. గుడ్డిలో మెల్ల శ్రేష్ఠం అన్న చందంగా ఇలాంటి మానవ మృగాలకు బలి కాకుండ బాలికలు అత్యాచార వేధింపులకు గురయి భయాందోళన చెందుచున్నారు. ప్రకాశం జిల్లా లో విద్యాలయాలు, ప్రభుత్వ బాలిక వసతి గృహాల కేంద్రంగా ఇలాంటి సంఘటనలు వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఎట్లా ఉన్నా కొండపి నియోజకవర్గం పరిధిలో కారుమంచి సంఘటన మొదలు జరుగు మల్లి సంఘటన వరకు పోలీస్ స్టేషన్ లో నమోదయిన కేసులను పరిశీలిస్తే విద్యాలయాలు, ప్రభుత్వ బాలికల వసతి గృహాల లో ఎందుకు జరుగుతున్నాయి, ఎవరు చేస్తున్నారు, ఇలాంటి సంఘటనలు వెలుగులోకి వస్తే ప్రభుత్వం,విద్యాశాఖ, పోలీస్, సాంఘిక సంక్షేమ శాఖ చేపడుతున్న చర్యలు, పెడుతున్న క్రిమినల్ కేసులు, ఎంత తీవ్రంగా ఉన్నాయో ప్రభుత్వ పెద్దలు అర్థం చేసుకోవచ్చు.కొండపి నియోజకవర్గం సింగరాయకొండ, జరుగుమల్లి మండలాలలో వెలుగు చూసిన ఇలాంటి సంఘటన పై అప్పటి జిల్లా కలెక్టర్ అన్సారియా జిల్లా విద్యాశాఖ అధికారి రిపోర్ట్ మేరకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు తో చోటు చేసుకున్న అనేక పరిణామాల నేపద్యం పోక్సో కేసు నమోదయింది. ఈ కేసులో జరుగుమల్లి ప్రభుత్వ బాలిక వసతి గృహం సంఘటన తో కదిలిన విచారణ పాకల, ఊళ్ల పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల చుట్టూ తిరిగింది. అయితే ఈ సంఘటనలకు భిన్నంగా ఇంకాస్త ముందుకు వెళ్ళి ఇరుముడి సినిమా తరహాలో జరుగుమల్లి ప్రభుత్వ బాలికల వసతి గృహం సిబ్బంది అమాయక బాలికను ఒంగోలు డి ఆర్ డి ఎ కార్యాలయం లో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగి ఇంట్లో విడిచి పెట్టిన సంఘటన అప్పటికే అతని చెరలో ఉన్న మరో బాలిక తన తెలివి తేటలతో తల్లి దండ్రులకు ఇచ్చిన సమాచారం తో ప్రమాదం నుండి బయట పడ్డారని బంధువులు ప్రజలు అనుకుంటున్నారు. గతంలో విద్యార్థినుల వేధింపుల తో చోటు చేసుకున్న పోక్సో కేసులో సరైన చట్ట పరమైన చర్యలు శిక్షలు పడి ఉంటే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకునేవి కాదని ఇలాంటి సంఘటనలలో మానవ మృగాలకు ప్రభుత్వ పెద్దలు ఆశీస్సులు ఇవ్వకుండా శిక్షలు పడే విధంగా చేస్తే విద్యార్థినులు, బాలికలు, యువతులు, మహిళలు మన ప్రాణాలు కాపాడు కొగలుతామని ప్రజలు చర్చించుకుంటున్నారు. తాజాగా వెలుగు చూసిన ఈ సంఘటన తో ప్రభుత్వం, విద్యాశాఖ, సంక్షేమ శాఖ పోలీస్ శాఖ అధికారులు సమన్వయం తో పోక్సో చట్టం అమలు తో పాటు బి ఎన్ ఎస్ చట్టం ప్రకారం కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

# సస్టైనబుల్ ఎనర్జీపై స్టూడెంట్స్ ఇన్నోవేటివ్ ఐడియాస్‌కు వేదిక

## –ఈఈఈ డిపార్ట్‌మెంట్‌లో ఆకట్టుకున్న పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటీషన్

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 30**

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్) ఈఈఈ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో "ఇన్నోవేషన్స్ ఇన్ సస్టైనబుల్ ఎనర్జీ" థీమ్‌పై నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటీషన్ విద్యార్థుల ఇన్నోవేషన్, టెక్నికల్ నాలెడ్జ్, క్రియేటివ్ థింకింగ్కు వేదికగా నిలిచింది.కళాశాల చైర్మన్ అండ్ కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ తన సందేశంలో విద్యార్థులు ఇన్నోవేషన్, రిసెర్చ్ కల్చర్, గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీస్పై దృష్టి సారించి సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవి కుమార్, ఎంబీఏ డిపార్ట్‌మెంట్ హెడ్ డా. కె. పావని ప్రారంభించారు. మొత్తం 17 టీమ్స్ పాల్గొని సస్టైనబుల్ ఎనర్జీకు సంబంధించిన వినూత్న పోస్టర్లను ప్రదర్శించాయి. బెస్ట్ పోస్టర్ విభాగంలో 2 టీమ్స్, బెస్ట్ ఇన్నోవేటివ్ పోస్టర్ ఐడియా విభాగంలో 1 టీమ్, బెస్ట్ పోస్టర్ డిజైన్ విభాగంలో 3 టీమ్స్ విజేతలుగా నిలిచి మొత్తం 6 టీమ్స్ బహుమతులు అందుకున్నాయి. పోస్టర్లను ఈఈఈ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీ ఎస్.ఎన్. మీరవలి, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ డిపార్ట్‌మెంట్ హెడ్ డా. షేక్



సూరియా షిహాబ్ మూల్యాంకనం చేసి విజేతలను ఎంపిక చేశారు.కార్యక్రమానికి ఈఈఈ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.ఎం. రూప మాస్టర్ ఆఫ్ సెరిమొనీస్ (ఎంసీ)గా వ్యవహరించారు. కార్యక్రమ నిర్వహణలో డా. షేక్ ఆరిఫ్, ఎం. నిఖిల్, ఐ. శ్రీదేవి, బాగాష్, శ్రీనివాసులు ఫ్యాకల్టీ కో–ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఈఈఈ డిపార్ట్‌మెంట్ హెడ్ డా. షేక్ మీరా షరీఫ్ మాట్లాడుతూ,



ఇటువంటి టెక్నికల్ కాంపిటీషన్స్ విద్యార్థుల్లో క్రియేటివిటీ, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్, టీమ్‌వర్క్ను పెంపొందించి భవిష్యత్ ఇంజినీర్లుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమ విజయానికి సహకరించిన ఈఈఈ ఫ్యాకల్టీ మరియు స్టూడెంట్స్ అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఒంగోలు 150 ఏళ్ల చారిత్రక వేడుకలు ఘనంగా ప్రారంభం

### –వేడుకల్లో పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 30**

ఒంగోలు నగర 150 సంవత్సరాల చారిత్రక వేడుకలు బుధవారం ఆనంద్ మినీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.డి. అహ్మద్ షరీఫ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జ్ఞాపికను అందుకున్నారు. అంతకుముందు ఒంగోలు నగర చారిత్రక వైభవం, సంస్కృతి, అభివృద్ధిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రముఖులు సందర్శించి తిలకించారు. నగర చరిత్ర, అభివృద్ధి ప్రస్థానానికి సంబంధించిన చిత్రాలను వారు ఆసక్తిగా పరిశీలించారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి అన్ని విధాలా సాధ్యం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 30**

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి అన్ని విధాలా సాధ్యపడుతుందని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు. బుధవారం నాడు ఆయన పొదిలి పట్టణంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో అభివృద్ధి అటకెక్కిందని తీవ్రంగా విమర్శించారు. ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిన వైకాపా ప్రభుత్వం అరాచక పాలన సాగించిందని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. అభివృద్ధికి చిరునామాగా కూటమి ప్రభుత్వాన్ని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కాటూరి నారాయణ ప్రతాప్, ముల్లా ఖుద్దూస్, మీగడ ఓబుల్ రెడ్డి, షేక్. షాహిద్, ఎండి గౌస్, షేక్ రసూల్ మహమ్మద్, షేక్ యాసిన్ తోపాటు పలువురు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌తో డాక్టర్ దద్దాల భేటీ



**సి ఎస్ పురం, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని బుధవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ప్రణాళికలు మరియు ఐడి కార్డుల పంపిణీ,పార్టీ బలోపేతానికి సంబందించి పలు కీలక అంశాల గురించి వైయస్ జగన్ తో ఆయన చర్చించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో 135 పంచాయతీలు, 6 జెడ్పీటీసీలు,75 ఎంపీటీసీలు,మున్సిపాలిటీ 32 వార్డులలో పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని ప్రత్యర్థులకు దీటుగా బలమైన అభ్యర్థులను బరిలో దించాలని,గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని,అన్ని విధాలుగా పార్టీ, నేను అండగా నిలబడతామని వైయస్ జగన్ భరోసా ఇచ్చినట్లు ఒక ప్రకటనలో దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.

# గ్రామీణ రహదారుల అభివృద్ధి

## కూటమి ప్రభుత్వానికే సాధ్యం

## టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 30**

గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పన ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంతాలను కలుపుతు గ్రామాలలో రహదారులను కూటమి ప్రభుత్వం రవాణా సౌకర్యం కల్పిస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. పల్లె పండుగ 3.0అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మండలంలోని నరసాయపాలెం నుండి గంగాపాలెం వరకు 1.90కోట్ల నిధులతో నూతనంగా నిర్మించనున్న తారు రోడ్డుకు బుధవారం అయన శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, రహదారులనిర్మాణానికి పేరెన్నిక గల ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని, గతంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు గ్రామాలలో సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, చర్చిల నిర్మాణం జరిగి గ్రామ స్వరాజ్యం సాధించిందని వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలు కునారిల్లి స్మశానాలను తలపించాయని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టితో వేలకోట్ల రూపాయలు రాష్ట్రంలో మంజూరు అయ్యాయని తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా దాదాపు 26.40కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, తారురోడ్లు నిర్మాణం చేపడుతున్నామని, యర్రగొండపాలెం నియోజకవర్గఅభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తున్నానని, ముఖ్యమంత్రి సహకారం మెండుగా ఉందని అన్నారు. మన నియోజకవర్గం అభివృద్ధి జరగడం కోసం చంద్రన్న ప్రభుత్వానికి అందరు అండగా నిలిచి స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో గెలుపు జెండా ఎగురావేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, నాయకులు వేగినాటి శ్రీనివాస్, కందుల నారాయణ రెడ్డి, కోటయ్య,మంత్రునాయక్, సత్యనారాయణ గౌడ్,చలామయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఏల్చూరులో ఇద్దరు మహిళల హత్య కేసులో ఇరువురు నిందితుల అరెస్టు




**సంతమాగులూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 30**

ఏల్చూరులో ఇద్దరు మహిళల హత్య కేసులో ఇరువురు నిందితులను బుధవారం అరెస్టు చేసినట్లు దర్శి డీఎస్పీ పి. బాలమురళీకృష్ణ తెలిపారు. సంతమాగులూరు సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ బాలమురళీకృష్ణ వెల్లడించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు దర్శి డీఎస్పీ పర్యవేక్షణలో సంతమాగులూరు సీఐ పి. శేషగిరిరావు దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలోని జగనన్న కాలనీలో ఈ నెల 25న రాత్రి జరిగిన ఘటనలో మీసరగండ్ల వసంతకుమార్ తన భార్య వీరనారాయణమ్మ, అత్త చిలకపాటి బ్రహ్మేశ్వరమ్మపై కత్తితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన బ్రహ్మేశ్వరమ్మ మృతి చెందగా, చికిత్స పొందుతున్న వీరనారాయణమ్మ సెప్టెంబర్ 26న మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి వసంతకుమార్‌తో పాటు అతని సోదరుడు మీసరగండ్ల అనిల్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. సంతమాగులూరు పోలీస్ స్టేషన్‌లో నేరం నంబర్ 153/2026 కింద భారతీయ న్యాయ సంహితలోని 103(1), 109, 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అరెస్టు చేసిన నిందితులను అద్దంకి ప్రథమ శ్రేణి న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

# పల్లెల్లో పశుసంపద అభివృద్ధికి ప్రభుత్వ సహకారం

## టీడీపీ నియోజకవర్గఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 30**

పశు సంపద, పశు సంతనోత్పత్తి జరిగితే పల్లెలు అభివృద్ధి పదంలో నడుస్తాయని, పశుపోశకులు ఆర్థిక అభివృద్ధి సాధిస్తే తద్వారా అన్ని రంగాలు తలసరి ఆదాయం పెరిగి రాష్టాభివృద్ధి జరుగుతుందని టీడీపీ నియోజకవర్గఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు.బుధవారం మండలంలోని నరసాయపాలెం పంచాయతీలో పల్లె పండుగ 3.0కార్యక్రమంలో భాగంగా రూ.2 లక్షల నిధులతో నిర్మించనున్న గోకులం షెడ్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణను ప్రోత్సహించడం, రైతులు మరియు పాడి రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తూ నిధులు కేటాయిస్తుందని అన్నారు.నరసాయపాలెం పంచాయతీలో 8 గోకులం షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎరిక్షన్ బాబు తెలిపారు. పశు పోషకులు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాదించాలని, రైతులకు మద్దతు ఇస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, నాయకులు వేగినాటి శ్రీనివాస్, కందుల నారాయణ రెడ్డి,మంత్రు నాయక్, సత్యనారాయణ గౌడ్,చలమయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# గిద్దలూరులో ఒక మోస్తరు వర్షం

## తీవ్ర ఎండల నుండి ఉపశమనం





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

గిద్దలూరు లో బుధవారం మధ్యాహ్నం మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుండి తీవ్రమైన భానుడి ప్రతాపం ఉండగా 1 .15 గంటల కు ఆకాశం ఒక్క సారిగా మేఘావృతమై వర్షం కురిసింది. దీంతో ఎండల వేడిమి నుంచి కొంత ఉపశమనం కలిగించింది. చుట్టూ పట్ల గ్రామాల్లో తుంపరలు పడ్డట్టు తెలుస్తుంది . వర్షాకాలంలో ఈ నెలలో ఇది రెండవ వర్షం . మధ్య కాలమంతా తీవ్ర మైన ఎండలే . కొద్ది పాటి వర్షానికి పట్టణంలో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. పట్టణంలోని అంకాలమ్మ వీధి కసెట్టి వారి వీధి పాండురంగారెడ్డి నగర్, ఆవులోళ్ళ వీధి శరాఫ్ బజార్, మున్సిపల్ కార్యాలయం లోకి నీళ్లు చేరాయి . వీధులన్నీ జల మాయమై పెద్ద కాలువలను తల్పించాయి. డ్రైనేజీలో ప్రజలు ఖాళీ వాటర్ బాటిల్స్ , ఇతరత్రా చెత్త చెదారం వేయటం తో డ్రైనేజీ లో నీటి ప్రవాహానికి ఆటంకం కలిగి ఆ చెత్త చెదారం వర్షపు నీటికి రోడ్ల పై చేర్చబడింది. కొద్దీ పాటి వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. అయితే పంట పొలాలు పదును కాలేదని రైతు లు అంటున్నారు. ఇటువంటి వర్షం మరోసారి కురిస్తే భూగర్భజల సంపద పెడుతుందని పేర్కొంటున్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం ఇవ్వాలి

**పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏ ఎఫ్ ఏజేఏసీ తరఫున మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవో బి సతీష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఉపాధి హామీ పనులకు క్షేత్రస్థాయిలో కీలకంగా పనిచేస్తున్న కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు తెలిపారు. ప్రస్తుతం అందుతున్న రూ 5,745 వేతనంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పేర్కొన్నారు. అక్రమ తొలగింపులను అరికట్టి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. డివిజన్ లేదా మండల స్థాయిలోబదిలీల అవకాశం కల్పించాలని అర్హత అనుభవం ఉన్నవారికి పదోన్నతులు ఇవ్వాలని కోరారు. విధి నిర్వహణలో మరణం లేదా అంగవైకల్యం చెందిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియో ఇవ్వటంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. తమ సమస్యలను అక్టోబర్ ఐదు లోపు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగుతామని కమిటీ తరపున తెలిపారు. ఈ కార్యక్రమంలో



అధ్యక్షులు చల్లా సురేష్ బాబు, ఉపాధ్యక్షులు ఆదాము, మధు బాబు, మల్లికార్జునరావు, ఇజ్రాయిల్, మాధవరావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలందించాలి

## - ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

## - నూతనంగా శిక్షణ పూర్తి చేసుకున్న పోలీస్ కానిస్టేబుళ్లకు ఎస్పీ దిశానిర్దేశం





**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలందించాలని శిక్షణ పూర్తి చేసుకుని తమ సొంత జిల్లాల్లో కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ వి. హర్ష వర్ధన్ రాజు దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 190 మంది స్టైపెండరీ పోలీస్ కానిస్టేబుళ్లు తొమ్మిది నెలల పాటు పోలీస్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని, తమ సొంత జిల్లాల్లో విధులు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం కొత్తమామిడిపాలెం వద్ద ఉన్న పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో కానిస్టేబుళ్లను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేయడం అనేది ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవ చేసే గొప్ప అవకాశం అని, పోలీసు ఉద్యోగం మిగిలిన ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే ఎంతో భిన్నమైనదని, ఎన్నో సవాళ్ళతో కూడుకున్నదని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. శిక్షణలో భాగంగా ఇండోర్, ఔట్‌డోర్ శిక్షణతో పాటు చట్టాలు, క్రిమినల్ లా, లా అండ్ ఆర్డర్, ఫిజికల్ ఫిట్‌నెస్, పరేడ్ డ్రిల్, ఆయుధాల వినియోగం, ట్రాఫిక్ నియంత్రణ, సీసీటీఎన్ఎస్, సైబర్ క్రైమ్, ఫోరెన్సిక్ సైన్స్, డిజిటల్ ఎవిడెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక పోలీసింగ్ అంశాలపై కూడా శిక్షణ అందించిన దానిపై మీ జిల్లాలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. విధి నిర్వహణను బాధ్యతగా, అంకిత భావంతో చేస్తూ, తాము ఎంచుకున్న విధులను ఇష్టపడి పనిచేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విధుల్లో భాగంగా శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రహదారులపై ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వారు విధులు నిర్వహించే జిల్లాకు, పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావడానికి కృషి చేయాలని, మనందరిదీ ఒకే యూనిఫాం, ఒకే బాధ్యత అనే భావనతో విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమ విద్యార్హతలకు అనుగుణంగా జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకుంటూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఇటీవల నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరిచినందుకు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) యన్. యుగంధర్ బాబు, డిటిసి సీఐ పాండురంగారావు, ఆర్ఐ రవికుమార్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా



**మార్కాపురం, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

మార్కాపురం జిల్లా నూతన ఎస్పీగా నియమితులైన పంకజ్ కుమార్ మీనాను గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నూతన ఎస్పీని కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు, ప్రజా సమస్యలు తదితర అంశాలపై ఇరువురు స్నేహపూర్వకంగా చర్చించుకున్నారు.

# ఎస్పీ పంకజ్‌కుమార్ మీనాను కలిసిన జనసేన నాయకులు



**మార్కాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 30**

మార్కాపురం జిల్లా నూతన ఎస్పీ పంకజ్ కుమార్ మీనాను మార్కాపురం జిల్లా జనసేన పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా జనసేన నాయకులు ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో ఎస్పీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మార్కాపురం ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు ఇమ్మడి కాశీనాథ్ తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీతో చర్చించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, సిరిగిరి శ్రీనివాసరావు, ఉమ్మడి రవీంద్ర, పిన్నబోయిన శ్రీనివాసులు, కంభం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు నియోజకవర్గంలో ఎస్ఎమ్‌సి ఎన్నికల్లో తెలుగుదేశం హవ్వ



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

ముత్తుముల అశోక్ రెడ్డి సారథ్యంలో గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల ఎస్ ఎమ్ సి ఎన్నికల ఫలితాలు స్థానిక రాజకీయ చర్చకు ప్రాధాన్యత సంతరించుకున్నాయి .అన్ని పాఠశాలల్లో తెలుగుదేశం మద్దతు దారులు విజయకేతనం ఎగురవేశారు: రాచర్ల --- 48 కి48 గిద్దలూరు --- 87 కు/85 బెస్తవారిపేట --- 55 కు58 కంభం 47 కు 45 కొమరోలు --- 60 కి 60 అర్ధవీడు 43 కు 34 కైవసం చేసుకున్నాయి. మద్దతుదారులు తెలుగుదేశం మద్దతు దారులు 327 విజయం సాధించి విజయడంఖా మోగిచారు . వైఎస్సార్ సీపీ మద్దతుదారులు కేవలం 14 చోట్ల మాత్రమే గెలుపొందారు. రాచర్ల , గిద్దలూరు కొమరోలు మండలాలు 100 శాతం విజయాలు – క్లీన్ స్వీప్ చేశారు. 6 మండలాల్లో ఎస్ ఎమ్ సి పలితాలు గిద్దలూరు నియోజ కవర్గంలో తాజా రాజకీయ సమీకరణాలపై చర్చకు దారితీస్తున్నాయి.

# ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తాం :ఎమ్మెల్యే కందుల

**మార్కాపురం,పెన్ పవర్ సెప్టెంబర్ 30**

ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి అర్జీకి తప్పకుండా పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు.బుధవారం పట్టణంలోని జవహర్ నగర్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కందుల ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా దర్బార్ కు వచ్చే ప్రతి సమస్యను తమ దృష్టికి వస్తుందని, వాటిలో ఇప్పటికే చాలా వరకు పరిష్కరించామని తెలిపారు. ఇంకా ఏవైనా పెండింగ్ లో ఉన్న అర్జీలు ఉంటే వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యంగా వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితుల విషయంలో దాదాపు ప్రతి ఒక్కరికీ న్యాయం చేశామని, అయినా ఇంకా ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటికి కూడా శాశ్వత పరిష్కారం చూపిస్తామని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.





# పోలీస్ శాఖకు అందించిన సేవలు మరువలేనిది

## - జిల్లా ఎస్పీ వి హర్ష వర్ధన్ రాజు - ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఆత్మీయ వీడ్కోలు





**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

ప్రకాశం.. మార్కాపురం జిల్లాల్లో పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు అత్యుత్తమ సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన మార్కాపురం డీఎస్పీ యు. నాగరాజు, పీసీఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై కె. వేణుగోపాల్, ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్సై ఎస్.కె. జిలానీ బాషా , అలాగే స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందిన త్రిపురాంతకం పోలీస్ స్టేషన్‌లో హైకోర్టు లైజన్ ఎఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్. రామారావు లను బుధవారం జిల్లా పోలీసు కల్యాణ మండపంలో జిల్లా ఎస్పీ వి. హర్ష వర్ధన్ రాజు, పోలీసు అధికారులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖకు సుదీర్ఘకాలం పాటు నిబద్ధత, అంకితభావంతో అందించిన సేవలను ఎప్పటికీ మరువలేమని, విధి నిర్వహణలో కేటాయించిన అన్ని విధులను సమర్థవంతంగా నిర్వహించి మంచి అధికారులుగా పేరు తెచ్చుకోవడం అభినందనీయమన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలతో పోలిస్తే పోలీసు శాఖలో విధులు భిన్నంగా ఉంటాయని, ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవలందించే అవకాశం పోలీసు శాఖలోనే అధికంగా ఉంటుందన్నారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో చూపిన నైపుణ్యం, వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభం సమయంలో తీసుకున్న చర్యలు, కోర్టులో లైజన్‌గా పోలీస్ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తాయని అన్నారు. వారి సర్వీసులో అనేక క్లిష్టమైన కేసులు ఎదురైనప్పటికీ, మనోధైర్యంతో, నాయకత్వ నైపుణ్యంతో వాటిని విజయవంతంగా పరిష్కరించారని తెలిపారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను కూడా చక్కగా నిర్వర్తించి, తమ పిల్లలను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్ది, వారు ఉన్నత స్థానాల్లో నిలిచేలా చేశారన్నారు. రిటైర్మెంట్ అనంతరం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్‌లో ఎటువంటి సహకారం అవసరమైనా పోలీసు శాఖ తప్పకుండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఓఎస్డీ (అడ్మిన్)నవజ్యోతి మిశ్రా , ప్రకాశం జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) యన్. యుగంధర్ బాబు, కందుకూరు డిఎస్పీ బాల సుబ్రమణ్యం,దర్శి డిఎస్పీ బాల మురళి కృష్ణ, సీఐలు,ఎస్సైలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బేస్ బాల్ క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేసిన బొబ్బూరి రమేష్





**సి ఎస్ పురం, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో మార్కాపురం జిల్లా జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని సాధించిన క్రీడాకారులకు బుధవారం సి ఎస్ పురం టిడిపి కార్యాలయంలో రాష్ట్రస్థాయి క్రీడా సర్టిఫికెట్లను మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అందజేశారు.ఈ సందర్భంగా బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత తొలిసారిగా జిల్లా బేస్బాల్ జట్టు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. సీఎస్ పురం గ్రామానికి చెందిన పెరుగు రమేష్ మార్కాపురం జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి తగిన శిక్షణ, ప్రోత్సాహం అందించడంతో విజయం సాధ్యమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన ప్రోత్సాహం, వేదిక లభిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించగలరని అన్నారు. బేస్ బాల్ జిల్లా క్రీడాకారులు కనబరిచిన ప్రతిభ ఇతర యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు క్రీడా రంగానికి మరింత ప్రాధాన్యం కల్పించి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సాహించాలని అన్నారు రాష్ట్రస్థాయిలో జిల్లా పేరును నిలబెట్టిన బాల్ క్రీడాకారులతోపాటు జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పెరుగు రమేష్ ను అభినందించారు భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర జాతీయస్థాయి నోటిలో పాల్గొని జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా కొబ్బరి రమేష్ కు బేస్ బాల్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పెరుగు రమేష్, క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# హై స్కూల్ ప్లస్ ఎస్ఎంసి చైర్మన్‌గా నాయబ్ రసూల్ ఎన్నిక



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

గిద్దలూరు పట్టణంలోని హైస్కూల్ ప్లస్ లో మంగళవారం జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలల్లో షేక్ నాయాబ్ రసూల్ ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సిద్దేశ్వర శర్మ తెలిపారు. గిద్దలూరు మండల ఎన్నికల పరిశీలకులుగా డాక్టర్ మొర్రి. పిచ్చయ్య హాజరై ఎన్నికలను నిర్వహించారు. 15 మంది స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ గా చల్లా జ్యోత్న్న ను ఎన్నుకోవడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య మరియు షేక్ బీబీ లను ఎస్ఎంసి సభ్యులుగా ప్రధానోపాధ్యాయులు ఆమోదించారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లకు మండల విద్యాశాఖ అధికారి అశ్వని కుమార్ , పరిశీలకులు పిచ్చయ్య ఎన్నిక పత్రాలను అందజేశారు.ఎన్నికల ప్రక్రియలో బాల గురవయ్య, స్వామి కుమార్, విజయరాజు, శోభారాణి, పీరయ్య, కరుణాకర్, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మం, జయ భారతి తదితరులు పాల్గొని ఎన్నికైన నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా డీఆర్వోగా ఎం. శ్రీదేవి బాధ్యతల స్వీకరణ



**మార్కాపురం, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

మార్కాపురం జిల్లా నూతన డీఆర్వోగా ఎం. శ్రీదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని డీఆర్వో ఛాంబర్‌లో ఆమె బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఏలూరు జిల్లా డీఆర్వోగా పనిచేసిన శ్రీదేవి బదిలీపై మార్కాపురం జిల్లాకు వచ్చారు.బాధ్యతలు స్వీకరించిన నూతన డీఆర్వోకు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. పలువురు తహసీల్దార్లు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీఆర్వో శ్రీదేవి జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఘనంగా అంగన్వాడి మాసోత్సవాలు

**పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

మండలంలోని పై రెడ్డిపాలెం, వెంకుపాలెం గ్రామాల్లో బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వానా ఆధ్వర్యంలో అంగనవాడి మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. రిజ్వానా మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార సేవల ప్రాధాన్యతను వారికి తెలిపారు. పిల్లలు ఎదుగుదల,ఎత్తు,బరువు ఆరోగ్య పరిస్థితిలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంలు నాగజ్యోతి, ఉపాధ్యాయులు బసవయ్య, లక్ష్మీ ప్రసన్న, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## డిడిఓ సుజాత



**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 30**

గ్రామాలను పరిశుభ్రంగా,సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి బుధవారం స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని నిర్వహించాలని మార్కాపురం డివిజనల్ అభివృద్ధి అధికారి పి.సుజాత సూచించారు.కొనకనమిట్ల మండలం గార్లదిన్నె గ్రామపంచాయతీలో నిర్వహించిన స్వచ్ఛ పథం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన ఆమె..అన్ని గ్రామ పంచాయతీల్లో వర్మీ కంపోస్ట్ తయారీని 100 శాతం ప్రారంభించి,నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.చెత్త సంపద తయారీ కేంద్రంలో పేరుకుపోయిన పొడి చెత్తను స్వచ్ఛ రథానికి విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.చెత్త సంపద తయారీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా నిర్వహణ చేపట్టాలని తెలిపారు.గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఈశ్వరమ్మ,ఈఓపీఆర్డీ శ్రీదేవి, పంచాయతీ అభివృద్ధి అధికారి,గ్రామ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్మీ హవల్దార్ కిషన్‌కు జిల్లా కలెక్టర్ విజయ సునీత ఘన నివాళి





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

బేస్తవారిపేట మండలం ల్ గ్రామంలో ఆర్మీ జవాన్ అకాల మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అస్సాంలో రోడ్డు ప్రమాదంలో హవల్దార్ కువ్వారపు కిషన్ సెప్టెంబర్ 27న రోడ్డు ప్రమాదంలో కిషన్ చెందారు బుధవారం స్వగ్రామం పందిళ్లపల్లి లో ప్రభుత్వ లాంఛనాలతో కిషన్ అంత్యక్రియలు నిర్వహించారు. కిషన్ పార్థివదేహానికి జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఘన నివాళి అర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ ఫంకజ్ కుమార్ మీనా ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, ఆర్మీ, పోలీస్ అధికారులు హాజరయ్యారు. కిషన్ కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ విజయ సునీత పరామర్శించారు. కుటుంబానికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా న్యాయం చేస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన కిషన్‌కు అధికారుల ఘన నివాళి అర్పించారు. కాకుండా వైఎస్సార్ సీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి తో పాటు పలువురు అది కారులు. రాజకీయనాయకులు పార్థివ దేహం పై పుష్ప గుచ్ఛాలుంచి ని వాళులు అర్పించారు. అధికార లాంఛనాల తో అంత్యక్రియలు నిర్వహించారు. గాల్లోకి మూడు రౌడ్ల కాల్పులు జరిపి గౌరవ వందనం చేశారు. అంత్యక్రియల్లో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొ ని కన్నీటి పర్యంతరం ఆయ్యారు.

# ఘనంగా మండవ పుల్లయ్య వర్ధంతి




**పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం మండవ పుల్లయ్య 13వ వర్ధంతిని మండవ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ దామచర్ల ఆంజనేయులు మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మండల టిడిపి నాయకులు కొండగుంట శ్రీనివాసరావు, మండవ మురళీమోహన్, పల్లపోతు రమేష్ బాబు, ఘట్టమనేని సుబ్బారావు, దాసరి కృష్ణారావు, మన్యం రమణయ్య, పల్లపోతు వెంకట్రావు, ఎర్ర నరేంద్ర, ఉన్నాం శ్రీనివాసరావు, చల్లా శ్రీనివాసరావు, కాటూరి మాధవరావు, ఓరుగంటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు నాకు రాజకీయ జీవితాన్ని ఇచ్చింది

## ఒంగోలు వైభవానికి నాటి తీపి గుర్తులే సాక్ష్యం

'ఒంగోలు ఉత్సవం'లో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

ప్రజల భాగస్వామ్యం నగరాభివృద్ధికి అసలైన బలం

ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు

ఒంగోలు చారిత్రక ఘనత సాటి లేనిది

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ఒంగోలు ఘనతను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత దామచర్ల జనార్ధన్ దే

మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

ఒంగోలుకు త్వరలో భారీ పరిశ్రమలు రానున్నాయి

జిల్లా కలెక్టర్ రాజాబాబు

త్వరలో 6000 పక్కా గృహాలు ప్రారంభం

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



















**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా స్థానిక మినీ స్టేడియంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న 'ఒంగోలు ఉత్సవం' కార్యక్రమంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ప్రసంగిస్తూ, ఒంగోలు నగరంతో తనకున్న సుదీర్ఘమైన, పేగుబంధం లాంటి ప్రత్యేక అనుబంధాన్ని ఆత్మీయంగా గుర్తు చేసుకున్నారు. ఒంగోలు చారిత్రక నేపథ్యాన్ని, పూర్వీకుల వైభవాన్ని భావితరాలకు అందించడానికి రేగొండ మల్లికార్జున రావు రచించిన ప్రత్యేక పుస్తకం ఎంతో ఆసక్తికరంగా ఉందని, ప్రజలందరూ దీనిని చదివి మన మూలాలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.

**రాజకీయ జన్మనిచ్చిన గడ్డ – ధనబలం కాక గుణబలమే ముఖ్యం**

తన రాజకీయ ప్రస్థానం 1977లో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం నుంచే ప్రారంభమైందని వెంకయ్యనాయుడు తెలిపారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ఒక సాధారణ రైతు కుటుంబానికి చెందిన యువకుడిగా తనను ఇక్కడి ప్రజలు గుండెల్లో పెట్టుకుని ఆదరించారని గుర్తుచేసుకున్నారు. నాటి ఎన్నికల్లో ప్రజలే స్వచ్ఛందంగా తన వెంట నడిచి, జీపు యాత్రలో రూ.200, రూ.300 చొప్పున నిధులు ఇచ్చి ధన వర్షం కురిపించారని, ఆనాడు రూపాయి కూడా అవినీతికి తావులేకుండా రాజకీయాలు చేశానని చెప్పారు. నేటి రాజకీయాల్లో ధన ప్రభావం, కుల ప్రాంత భేదాలు ఎక్కువవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన... వ్యక్తిత్వం, సామర్థ్యం, నడవడిక ప్రాతిపదికగానే ప్రజలు తమ నాయకులను ఎన్నుకోవాలని హితవు పలికారు. నాటి సిద్ధాంత రాజకీయాలు, కష్టపడే మనస్తత్వమే తదనంతర కాలంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ, అద్వానీ లాంటి అగ్రనేతల మధ్య కూర్చుని పనిచేసే అవకాశాన్ని, దేశంలోనే రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవిని అందించిందని పేర్కొన్నారు. చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన తాను సాధారణ విద్యార్థి నాయకుడిగా ఎదిగానని వెంకయ్యనాయుడు తెలిపారు. తల్లి కోరిక మేరకు లాయర్ కావాలని కోర్సు పూర్తి చేసినప్పటికీ, జయప్రకాష్ నారాయణ సంపూర్ణ క్రాంతి ఉద్యమంలో పాల్గొనడం వల్ల ఎమర్జెన్సీ కాలంలో 17 నెలల 25 రోజుల పాటు జైలు శిక్ష అనుభవించాల్సి వచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఇందిరా గాంధీ ఆనాడు జైల్లో పెట్టడం వల్లే తాను లాయర్ నల్లకోటు వదిలి, ప్రజాసేవకుడిగా తెల్ల చొక్కా, తెల్ల పంచె వేసుకుని నిత్యం ప్రజల్లో ఉండే భాగ్యం కలిగిందని చమత్కరించారు. ప్రజా జీవితంలో క్రమశిక్షణతో ఇష్టపడి కష్టపడి పనిచేస్తే ఏనాడూ నష్టం జరగదని, నేటి యువత ఈ లక్షణాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన 'ఒంగోలు గిత్త' జాతి విశిష్టతను, దాని పౌరుషాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. విదేశాల్లో మన జాతి పశువులను తీసుకెళ్లి కొత్త బ్రీడ్స్ తయారుచేస్తుంటే, మన మాతృభూమిలో వాటిని కాపాడుకోవడంలో నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు. అలాగే తాను కేంద్ర గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖల మంత్రిగా ఉన్నప్పుడు 'పల్లె పల్లెకు పక్కా రోడ్డు' ఉండాలని పట్టుబట్టి 'ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన'ను వాజ్‌పేయీ ద్వారా ప్రారంభింపజేశానని వివరించారు. గ్రామానికి రోడ్డు లేకపోతే డాక్టర్, ట్రాక్టర్, అభివృద్ధి ఏదీ రావని, పల్లెలు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మి పనిచేశానని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను, పరిశుభ్రతను జీవన విధానంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. చెరువులు, కాలువలు, రోడ్ల ఆక్రమణలకు దూరంగా ఉండాలని కోరారు. సన్మానాలు, శాలువాలు కప్పడం కంటే ఆడంబరాలు తగ్గించి ప్రేమతో గౌరవించుకోవడం ముఖ్యమని సూచించారు. "ప్రకృతిని మనం ప్రేమిస్తే – – ప్రకృతి మనల్ని రక్షిస్తుంది" అనే సూత్రాన్ని పాటిస్తేనే సమాజం ఆరోగ్యకరంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్, కమిషనర్లు సమన్వయంతో పనిచేస్తే ఏ నగరమైనా ఊహించని రీతిలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. నేడు భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని, ప్రపంచ ప్రసిద్ధ ఐటీ సంస్థలకు తెలుగువారే సీఈఓలుగా నాయకత్వం వహించడం మన నేల తెలివితేటలకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూలి 150 ఏళ్ల చరిత్రతోపాటు రానున్న కాలంలో ఒంగోలు భవిష్యత్తును నిర్మించాలి. నగరాభివృద్ధి అంటే ఎత్తైన భవనాలు, రహదారులే కాదు, ప్రజలకు అవసరమైన తాగునీరు, పారిశుధ్యం, గృహవసతి, ఆరోగ్యం, పౌర సదుపాయాలు అందించినపుడే అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. ప్రజల భాగస్వామ్యమే నగరాభివృద్ధికి అసలైన బలం. ఒంగోలు అభివృద్ధి ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడి పై బాధ్యత ఉందన్నారు. స్వచ్ఛ భారత్, అమృత్ 2.0, పీఎం గ్రామీన్ సడక్ ఆవాస్ యోజనతో పట్టణ జీవన ప్రమాణాల మెరుగుదలకు అవాకాశం ఏర్పడుతుందన్నారు. యువత విద్య, విజ్ఞానం, సాంకేతికతలో పోటీపడి రాణించడమే కాకుండా భాష, సంస్కృతి, ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సినవ అవసరం ఉందన్నారు. పర్యావరణం, ప్రజా ఆస్తులు, సామాజిక ఐక్యత ప్రతి పౌరుడి బాధ్యత. ఒకే రోజు భారీ సుమారు ఎనభై వేల గృహాల నుండి తడి చెత్త, పొడి చెత్త వేరుచేసే పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టి ప్రపంచ రికార్డులో నమోదు చేయించడం అభినందనీయమన్నారు. ఒంగోలు అభివృద్ధికి సేవలందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు, స్వచ్ఛంద సంస్థలు, పౌరుల సేవలను విస్మరించ కూడదన్నారు. గత వైభవాన్ని గౌరవిస్తూ.. వర్తమాన బాధ్యతను నిర్వర్తిస్తూ.. భవిష్యత్తును సంకల్పంతో నిర్మించాలి. ఒంగోలులో జల వనరుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, ఇళ్లు, మౌలిక వసతులు, అడవుల అభివృద్ధి వంటి అంశాల్లో ఎన్నో పరిమితులు ఉండేవని. ప్రస్తుతం అభివృద్ధికి అనేక అవకాశాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఒంగోలు నగరం అభివృద్ధి, సౌభాగ్యం, సాంస్కృతిక వైభవంతో శతాబ్దాల పాటు విరాజిల్లాలి అని ఆకాంక్షించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో ఒంగోలును 'వికసిత ఒంగోలు'గా తీర్చిదిద్దాలి తద్వారా వికసిత ఒంగోలు ద్వారా వికసిత ఆంధ్రప్రదేశ్‌కు పునాది వేయాలన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్ సాధనతో వికసిత భారత నిర్మాణానికి దోహదపడాలి ఇందుకోసం అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు.

రాజ్య సభ సభ్యులు బాష్యం రామ కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో పలు హోదాలు నిర్వర్తించి అనంతరం ఉపరాష్ట్రపతి గా విధులు నిర్వహించిన ముప్పవరపు వెంకయ్య నాయుడు ఆదర్శనీయులు అని కొనియాడారు.ఒంగోలుకు ఒక ప్రత్యేకమైన చరిత్ర, గుర్తింపు ఉన్నాయన్నారు. 1876 సెప్టెంబర్ 30 న ఒంగోలు మున్సిపాలిటి గా ఉంటూ నేడు కార్పోరేషన్ గా ఏర్పడటం ఒక చరిత్ర అని అన్నారు. ఒంగోలు జిల్లా ప్రతిభ కు కొదవలేదని, ఒంగోలు గిత్తకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు.రాష్ట్ర ఇందన శాఖా మంత్రి గొట్టి పాటి రవికుమార్ మాట్లాడుతూ ఘన చరిత్ర ఒంగోలు సొంతమని, ఎంతో మంది పోరాట యోధులు, కవులు , ప్రముఖులు ఉన్నారన్నారు. ఒకప్పుడు నెల్లూరు జిల్లాలో ఒంగోలు భాగమని, జిల్లా ఏర్పడి కార్పోరేషన్ స్థాయికి ఎదిగిందన్నారు. అద్దంకి రాజుల పాలనలో పలు శాసనాలలో ఒంగోలు ప్రస్తావన ఉందన్నారు. ఒకే రోజు చాలా మొత్తంలో చెత్త సేకరణ ద్వారా ప్రపంచ రికార్డ్ సొంతం చేసుకోవడం గొప్ప విషయమన్నారు. వెంకయ్య నాయుడు గొప్ప వ్యక్తి, మంచి నేత,అభివృద్ధి ప్రదాత అని కొనియాడారు. రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖామంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ నూటా యాభైవ సంవత్సర సంబరాలు నిర్వహంచు కోవడం విశేషం అన్నారు,. ఒంగోలులో పుట్టి ఒంగోలు వాసిగా నేడు గవర్నర్ హోదాలో ఈ కార్యాక్రమానికి హాజరైన కంభం పాటి హరిబాబుకి అభినందనలు తెలియజేస్తూ ఒంగోలు ఘనతను ప్రపంచానికి తెలియ చెప్పిన ఘనత స్థానిక శాసన సభ్యుడు దామచర్ల జనార్దన్ కే దక్కుతుందని కొనియాడారు. నూటా యాభై సంవత్సారాల గుర్తుగా ఒకే రోజు 150 మెడికల్ క్యాపులు నిర్వహించడం సామాన్యమైన విషయం కాదన్నారు. ఒంగోలు విద్యా, విద్య రంగంలో విరాజిల్లుతున్నదన్నారు. శక్తి సామర్థ్యాలకు ప్రతీక ఒంగోలు గిత్త అని అన్నారు. ఒంగోలు మరింత ముందుకు ప్రగతి పథంలో ఉండాలన్నారు. పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మాగుంట సుబ్బరామిరెడ్డి రెడ్డి ద్వారా రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. ఈ వేడుకలు నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. అమృత్ 1.0 కార్యక్రమ ప్రదాత వెంకయ్యనాయుడని కొనియాడారు. కేంద్ర మంత్రిగా అధిక సంఖ్యలో టిడ్కో గృహాలను కేటాయించాలన్నారు, ఒంగోలు వాసి కంభం పాటి హరిబాబు అని గవర్నర్ గా ఉన్నత స్థానంలో ఉండటం ఒంగోలు వాసుల అదృష్టమన్నారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ ఒంగోలుకు బి.పి.సి.యల్,ఇండో సోల్ వంటి భారీ పరిశ్రమలు రానున్నాయని, తద్వారా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. అదే విధంగా కొత్త పట్నం హార్బర్, రిలియన్స్ వారి బయో గ్యాస్ ప్లాంట్, రామాయ పట్నం పోర్టు ఏర్పాటు పనులు జరుగుతున్నాయన్నారు. ఒంగోలు మరో మెట్రోపాలిటన్ సిటిగా రూపాంతరం చెందుతుందని ఆశా భావం వ్యక్తం చేసారు. స్థానిక శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ ఒంగోలు మున్సిపాలిటి ఏర్పడి నూటా యాభై సంవత్సరాలు అయిన సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. మాజీ ఉప రాష్ట్ర పతి యం.వెంకయ్య నాయుడు పద్మ విభూషణ్ బిరుదు పొందారన్నారు. వారు కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో టిడ్కో గృహాలను మంజూరు చేశారన్నారు. ఈ తరం వారికి తెలిసేలా 20 మంది ఒంగోలు ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒంగోలు ఖ్యాతి ని దేశ విదేశాలకు తెలిసేలా గెలాక్సి గ్రానైట్ చేసిందన్నారు. ఆరు వేల టిడ్కో గృహాలు త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, సాంస్కృతిక శాఖ చైర్ పర్సన్ తేజస్వి,పలువురు శాశన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, విజయకుమార్, హర్షవర్ధన్ రాజు, పలువురు ఎమ్మెల్యేలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, ఏపీ రాష్ట్ర మైనారిటీ వ్యవహారాలకు సలహాదారులు ఎం.ఏ. షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భాగా ఒంగోలు నగరానికి తమ విశిష్ట సేవలు ద్వారా ఖ్యాతిని ఆర్జించి పెట్టిన పలువురు ప్రముఖులను సత్కరించారు. తొలుత పలువురు విదార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.















# పోలీస్ శాఖలో నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం డాక్టర్ నాగరాజు

## ప్రెస్ క్లబ్ లో పదవీ విరమణ సన్మాన సభ







**మార్కాపురం, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

మార్కాపురం ప్రెస్ క్లబ్‌లో డీఎస్పీగా పదవీ విరమణ పొందిన డాక్టర్ యు. నాగరాజుకు ఆత్మీయ అభినందన సభ ఘనంగా స్థానిక జర్నలిస్టులు నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు రమణ మాట్లాడుతూ పోలీస్ శాఖలో 36 ఏళ్లకు పైగా సేవలందించిన నాగరాజు నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని కొనియాడారు. మార్కాపురం ప్రాంతంలో ఆయన పనిచేసిన కాలంలో ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడ్డారని, జర్నలిస్టులతో స్నేహపూర్వకంగా వ్యవహరించేవారని గుర్తు చేశారు. ఆయన సేవలు యువ అధికారులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ శ్రీను మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో నాగరాజు చూపిన చొరవ, తెగువ మరువలేనివని, పోలీస్,ప్రెస్ మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. సాక్షి దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ నరసింహులు మాట్లాడుతూ క్రమశిక్షణ, మానవత్వం కలగలిసిన వ్యక్తిత్వం నాగరాజుదని, విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడని తత్వం ఆయన సొంతమన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా సమాజ సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. వార్త దినపత్రిక బ్యూరో అల్లురిరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం డివిజన్ లో పనిచేసిన సమయంలో ఎన్నో క్లిష్టమైన కేసులను చాకచక్యంగా పరిష్కరించారని, నిజాయితీగల అధికారిగా తనదైన ముద్ర వేశారని తెలిపారు. అనంతరం డాక్టర్ నాగరాజును శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని జర్నలిస్టులు ఆకాంక్షించారు. చివరగా సన్మాన గ్రహీత డీఎస్పీ డాక్టర్ యు. నాగరాజు భావోద్వేగంతో మాట్లాడుతూ ఈ రోజు నన్ను ఇంత ఘనంగా సన్మానించిన జర్నలిస్టు మిత్రులందరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు. 36 ఏళ్ల సర్వీసులో ఎన్నో ఒడిదుడుకులు చూశాను. ఈ యూనిఫాం వదిలి వెళుతున్నానంటే మనసు చాలా బాధగా ఉంది. ఈ ఖాకీ బట్ట నాకు కేవలం ఉద్యోగం కాదు.. నా జీవితం. నా సర్వీసులో నేను ఎప్పుడూ ఒకటే నమ్మాను. బాధితుల పక్షాన నిలబడాలని, న్యాయం కోసం పనిచేయాలని.

ఆ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. అందుకే కొన్నిసార్లు కఠినంగా ఉండాల్సి వచ్చింది. ఈ ప్రయాణంలో జర్నలిస్టులు నాకు ఎంతో అండగా నిలిచారు. మీరంతా చాలా మంచివారు. నిజాన్ని నిర్భయంగా రాసే మీరు నిజమైన ప్రజా సేవకులు. పోలీసులకు, ప్రజలకు మధ్య వారధిగా మీరు చేస్తున్న సేవ వెలకట్టలేనిది. మీ సహకారం లేకుండా నేను ఈ స్థాయికి వచ్చేవాడిని కాదు. పదవీ విరమణ పొందినా నేను మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. ప్రజా సేవలోనే నా మిగిలిన జీవితం కొనసాగిస్తాను. నన్ను మీలో ఒకడిగా ఆదరించిన మార్కాపురం జర్నలిస్టులను జీవితంలో మర్చిపోలేనని అన్నారు.

# డిజిటల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, టెక్నాలజీ ఇంటిగ్రేషన్‌పై వీఐఐటీలో అవగాహన కార్యక్రమం



**కూర్మన్న పాలెం:పెన్ పవర్ ,సెప్టెంబర్30**

విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో డిజిటల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ టెక్నాలజీ ఇంటిగ్రేషన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ సొసైటీ, విశాఖపట్నం వ్యవస్థాపకురాలు వఫీరా జొన్నాడ రిసోర్స్ పర్సన్‌గా హాజరయ్యారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి డిజిటల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, టెక్నాలజీ ఇంటిగ్రేషన్, సాంకేతికత ఆధారిత ఆవిష్కరణల్లో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు.
డిజిటల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో భాగంగా నిజ జీవిత సమస్యలను గుర్తించి, డిజిటల్ టెక్నాలజీలను ఉపయోగించి ఉత్పత్తులు, సేవలు లేదా వ్యాపార నమూనాలను అభివృద్ధి చేయడం గురించి వివరించారు. కేవలం అప్లికేషన్లను రూపొందించడం కాకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను గుర్తించి వాటికి సమర్థవంతమైన పరిష్కారాలను అభివృద్ధి చేయాలని విద్యార్థులకు సూచించారు. మార్కెటింగ్, సేల్స్, ఆపరేషన్స్, కస్టమర్ సర్వీస్, ఫైనాన్స్, నిర్ణయాలు తీసుకోవడం వంటి వివిధ వ్యాపార కార్యకలాపాల్లో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. సోషల్ మీడియా, ఈ-కామర్స్ ప్లాట్‌ఫార్మ్‌లు, క్లౌడ్ ఆధారిత సాఫ్ట్‌వేర్, ఆన్‌లైన్ పేమెంట్ సిస్టమ్స్, డేటా అనలిటిక్స్, ఆటోమేషన్ వంటి డిజిటల్ సాధనాల ద్వారా వ్యాపారాల పరిధిని విస్తరించడం, సామర్థ్యాన్ని పెంచడం, కస్టమర్లతో మెరుగైన అనుసంధానాన్ని సాధించడం వంటి అంశాలను వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను వ్యాపార సహాయక సాధనంగా ఉపయోగించుకోవచ్చని పేర్కొంటూ మార్కెట్ రీసెర్చ్, కంటెంట్ క్రియేషన్, డేటా అనాలిసిస్, కోడింగ్, కస్టమర్ సపోర్ట్, కొత్త ఆలోచనల రూపకల్పన వంటి కార్యకలాపాల్లో ఏఐ వినియోగాన్ని వివరించారు. విద్యార్థులు తమ డిజిటల్ మరియు ప్రొఫెషనల్ ఐడెంటిటీని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పోర్ట్‌ఫోలియోలు, ప్రాజెక్టులు, సర్టిఫికేషన్లు, లింక్డ్‌ఇన్ వంటి ప్రొఫెషనల్ ప్లాట్‌ఫార్మ్‌లను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. డిజిటల్ ఎకానమీలో ఉద్భవిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరమైన సాంకేతిక, వృత్తిపరమైన, ఎంటర్‌ప్రెన్యూరియల్ నైపుణ్యాలపై విద్యార్థులకు కార్యక్రమం ద్వారా ప్రాక్టికల్ అవగాహన కలిపించారు . ఈ సందర్భంగా డా. జె. సుధాకర్, ప్రిన్సిపాల్; డా. వి. మధుసూదన రావు, రెక్టర్; డా. టి.వి. మధుసూదన రావు, ఏఐ అండ్ డీఎస్ విభాగాధిపతి; డా. జి. నీలిమ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాధిపతి కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. విద్యార్థులకు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. జ్యోతి, ఏఐ అండ్ డీఎస్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. మాధవి, ఏఐ అండ్ డీఎస్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. పి. విశ్వేశ్వర రావు సమన్వయం చేశారు.

# సి ఎస్ పురంలో అందుబాటులోకి ఫిజియోథెరపీ సేవలు

### డాక్టర్ కలవకూరి వెంకటేష్



**సి ఎస్ పురం, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

శరీరంలోని వివిధ భాగాల్లో ఏర్పడే నొప్పులు, కండరాలు, కీళ్ల సమస్యలకు పరిష్కరించుటకు మండల కేంద్రమైన సి ఎస్ పురం లో బాలాజీ ఫిజియోథెరపీ రిహాబిలిటేషన్ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు డాక్టర్ కలవకూరి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎక్కువసేపు కూర్చోవడం, శారీరక శ్రమ, గాయాలు, ప్రమాదాలు, కీళ్ల సమస్యలు తదితర కారణాలతో చాలామంది శారీరక నొప్పులతో బాధపడుతున్నారని చెప్పారు. ఆయా సమస్యలకు కారణాలను గుర్తించి, వ్యక్తి పరిస్థితికి అనుగుణంగా ఫిజియోథెరపీ చికిత్స అందించడం ద్వారా శరీర కదలికలను మెరుగుపరచవచ్చని వివరించారు. గాయాలు లేదా శస్త్రచికిత్సల అనంతరం శరీర కదలికలు సాధారణ స్థితికి రావడంలో రిహాబిలిటేషన్ చికిత్స కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. నొప్పి తీవ్రతను బట్టి అవసరమైన వ్యాయామాలు, చికిత్సా విధానాలను నిపుణుల సూచనల మేరకు అందిస్తామని పేర్కొన్నారు. నొప్పులు ఉన్నంత మాత్రాన వాటిని నిర్లక్ష్యం చేయకుండా, సమస్యకు తగిన సమయంలో నిపుణులను సంప్రదించాలని డాక్టర్ వెంకటేష్ సూచించారు. మండలంలోని పరిసర గ్రామాల ప్రజలకు ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉండేలా క్లినిక్ ను ఏర్పాటు చేశామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చింతలపల్లి ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి చైర్మన్గా జి జ్యోతి

## వైస్ చైర్మన్‌గా ఎం రాధ ఎన్నిక






**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

కొమరోలు మండలం చింతలపల్లి లోని మండల ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గా జి జ్యోతి, వైస్ చైర్మన్ గా ఎం రాధా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టుగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద ప్రకటించారు. కొమరోలు మండలంలోని విద్యాసంస్థలకు మంగళవారం ఎస్ఎంసి ఎన్నికలు జరిగాయి. అందులో భాగంగా చింతలపల్లి లోని మండల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఎస్ఎంసి ఎన్నికలలో పాల్గొన్న సభ్యులు జి జ్యోతిని చైర్మన్ గాను, ఎం రాధను వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ప్రధానోపాధ్యాయురాలు జయప్రద ప్రకటించారు. ఎస్ఎంసి ఎన్నికల ప్రక్రియను చింతలపల్లి పంచాయితీ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ సారే ఎల్లాలు నాయుడు ఎల్లాలు నాయుడు, ఆ పార్టీ నాయకులు ఊస రాముడు, తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన చైర్మన్ జ్యోతిని, వైస్ చైర్మన్ రాదను అభినందించారు. చింతలపల్లి పాఠశాలలో జరిగిన ప్రక్రియను గిద్దలూరు రూరల్ సీఎం రామకోటయ్య తమ సిబ్బందితో పర్యవేక్షించారు. కాగా మలికే పల్లెలోని మండల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఎస్ఎంసి ఎన్నికలలో ఆ గ్రామానికి చెందిన దాసరి దుర్గ చైర్మన్ గాను, ఈ సుబ్బారెడ్డి వైస్ చైర్మన్ గారు ఎన్నికైనట్లుగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర రెడ్డి ప్రకటించారు. ఎన్నికల కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు సారే ఎల్లాలు నాయుడు, ఊసా రాముడు తదితర నేతలు కార్యకర్తలు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్ లను అభినందించారు.

# ఆశ్రమ పాఠశాలలో 'మిషన్ మార్చి' కార్యాచరణ అమలు చేయాలి



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 30**: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో 'మిషన్ మార్చి' కార్యాచరణను తప్పక అమలు చేయాలని జీకేవీధి ఏటీడబ్ల్యూఓ జయనాగలక్ష్మి సూచించారు. బుధవారం మండలంలోని పెదవలస బాలుర ఆశ్రమ పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరిశీలించి, మెనూ అమలు తీరును తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.ద

# తడి చెత్త ను ఉపయోగించి వర్మీ కంపోస్ట్ తయారుకు శిక్షణ






**అర్థవీడు, పెన్ పవర్, సెప్టెంబర్ 30**

తడి చెత్త ను ఉపయోగించి వర్మీ కంపోస్ట్ తయారు చేసేందుకు శిక్షణ నిర్వహించారు. అర్థవీడు గ్రామపంచాయతీ నందు ఎక్స్పోజర్ విజిట్ ఒక్క రోజు శిక్షణా ప్రగతి కార్యక్రమాన్ని గౌరవ పంచాయతీ రాజ్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ ఖాసిం పీరా అధ్యక్షతన తడి చెత్త ను ఉపయోగించి వర్మీ కంపోస్ట్ తయారు చేయడానికి సంబంధించిన శిక్షణను ఇచ్చారు. అర్థవీడు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నందు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వి అప్పాజీ ఆధ్వర్యంలో మండలంలోని అందరూ పంచాయతీ అభివృద్ధి అధికారులకు, హరిత రాయబారులకు గ్రీన్ కార్డులకు ప్రతి ఇంటి నుంచి సేకరించిన తడి చెత్తను ఉపయోగించి వర్మి కంపోస్టు తయారు చేయడానికి సంబంధించిన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. .అన్ని గ్రామ పంచాయతీల్లో వర్మీ కంపోస్ట్ తయారీని 100 శాతం ప్రారంభించి నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెత్త సంపద తయారీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా నిర్వహణ చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఖాసిం పీర, ఉపమండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వి అప్పాజీ, పంచాయతీ కార్యదర్శి నారాయణ స్వామి, గ్రామ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అంగన్వాడి ఉత్సవ్ వేడుకలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ప్రధానిగా 25 వసంతములు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ ఉత్సవం అంగరంగ వైభవంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండిశెట్టి వెంకటరమణయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అందరికీ అనేక సంక్షేమ కార్యక్రమాలను ఒక వైపు ప్రవేశపెడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ కేంద్రం ద్వారా పిల్లలకు అందుతున్న పోషక పదార్థాలు,గర్భిణులకు అందుతున్న పోషక పదార్థాలు,మాతృవందన్ యోజన,గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ గ్రామ పెద్దలు అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లల తల్లులు అంగన్వాడి సూపర్వైజర్, టీచర్, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సి ఎస్ పురం లో బిజెపి మండల కార్యవర్గ సమావేశం -పాశం రామకృష్ణ



**సి ఎస్ పురం, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

మండల కేంద్రంలోని సీఎస్ పురం బిజెపి కార్యాలయంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివియన్ మాధవ్ ఆదేశాల మేరకు, జిల్లా బిజెపి అధ్యక్షులు పి వి కృష్ణారావు సూచనలతో గురువారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు మండల బిజెపి అధ్యక్షులు పాశం రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయాలనుకునే వారి వివరాలను సేకరించనున్నట్లు పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించడం, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతం చేయడంపై కార్యవర్గ సమావేశంలో దిశానిర్దేశం చేయనున్నట్లు పాశం రామకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు, మండల ఇన్చార్జి కొండిశెట్టి వెంకటరమణయ్య, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మాదినేని లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇండ్ల వెంకట సత్యం ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేసి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రంపులలో స్వచ్ఛపదం కార్యక్రమం



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 30**: పెదవలస గ్రామపంచాయతీ పరిధిలోని రంపుల గ్రామంలో బుధవారం స్వచ్ఛపదం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న బిన్--బ్యాగ్ సిస్టంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఇంట్లో ఉత్పత్తయ్యే తడి చెత్తను బిన్‌లో వేసి ప్రతిరోజూ హరిత రాయబారులకు అందించాలని సూచించారు. పొడి చెత్తలోని ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ఇతర ప్లాస్టిక్ వస్తువులు, ఇనుప సామగ్రిని బ్యాగ్‌లో సేకరించి, గ్రామానికి స్వచ్ఛరథం వచ్చినప్పుడు అందజేయాలని వివరించారు. వీటి ద్వారా వచ్చే మొత్తాన్ని నగదు రూపంలో లేదా అవసరమైన సామగ్రి రూపంలో పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బిహెచ్వి రమణబాబు, డిప్యూటీ ఎంపీడీఓ జగదీష్, పంచాయతీ కార్యదర్శి కిట్లంగి బాలకృష్ణ,పీసా సభ్యులు దొరబాబు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్కి 2'లో సుమతి పాత్ర ఏంటి?.. దీపిక ఎగ్జిట్‌తో మరింత ఆసక్తికరంగా మారిన కథ

ప్రభాస్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' సినిమాకు కొనసాగింపుగా రాబోతున్న 'కల్కి 2'పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. తొలి భాగంలో కీలకంగా నిలిచిన సుమతి పాత్ర సీక్వెల్‌లో ఎలా ఉండబోతోందన్న అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ పాత్రను తొలి సినిమాలో దీపికా పదుకొణే పోషించగా.. ఆమె సీక్వెల్ నుంచి తప్పుకోవడంతో సుమతి పాత్ర భవితవ్యంపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

**సుమతి పాత్ర చుట్టూనే తొలి భాగం కథ**

'కల్కి 2898 ఏడీ' కథలో సుమతి పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఆమె గర్భంలో పెరుగుతున్న శిశువు భవిష్యత్తులో కల్కి అవతారంగా మారుతాడనే అంశాన్ని కథలో కీలకంగా చూపించారు. దీంతో సుమతిని రక్షించేందుకు జరిగే ప్రయత్నాలు, ఆమెను వెంబడించే శక్తుల మధ్య సంఘర్షణ కథలో ప్రధాన అంశంగా నిలిచింది.



దీపికా పదుకొణే ఈ పాత్రలో నటించారు. అయితే 'కల్కి 2' నిర్మాణానికి సంబంధించిన విషయాల్లో ఆమె ప్రాజెక్ట్ నుంచి బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. దీంతో సుమతి





పాత్రను కొనసాగించేందుకు మరో నటిని ఎంపిక చేస్తారా? లేక తొలి భాగంలోనే ఉన్న దృశ్యాలతో పాత్రను ముగిస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**కొత్త పాత్రలు ఉండవన్న దర్శకుడి వ్యాఖ్యలు**

'కల్కి 2'లో కొత్తగా పెద్దగా కొత్త పాత్రలను పరిచయం చేయడం లేదని దర్శకుడు నాగ్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత ప్రాధాన్యం తెచ్చాయి. తొలి భాగంలో పరిచయమైన పాత్రలే సీక్వెల్‌లోనూ కొనసాగుతాయని ఆయన పేర్కొన్నట్లు సమాచారం.దీంతో సుమతి పాత్ర విషయంలో చిత్రబృందం ఎలాంటి నిర్ణయం తీసుకుందనే ఆసక్తి పెరిగింది. ఒకవేళ సుమతి పాత్రలో మరో నటిని తీసుకున్నా.. అది కొత్త పాత్ర కాకుండా ఇప్పటికే ఉన్న పాత్రకు కొనసాగింపుగానే పరిగణించే అవకాశం ఉంది.

**కథలో కీలక మలుపు ఉంటుందా?**

దీపికా పదుకొణే తప్పుకోవడం నేపథ్యంలో సుమతి పాత్రను కథ ప్రారంభంలోనే ముగిస్తారా? లేక ఆమె కథను మరో మలుపుతో ముందుకు తీసుకెళ్తారా? అనే విషయంపై ప్రస్తుతం స్పష్టత లేదు. దీనిపై సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో వివిధ రకాల చర్చలు జరుగుతున్నాయి.

మరోవైపు 'కల్కి 2'లో ప్రభాస్ పోషిస్తున్న భైరవ, కమల్ హాసన్ పాత్ర యాస్కిన్, అమితాబ్ బచ్చన్ పోషిస్తున్న అశ్వత్థామ పాత్రల మధ్య సంఘర్షణ మరింత కీలకంగా ఉండబోతుందనే అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సుమతి పాత్ర కథలో ఎంతవరకు కొనసాగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

**థియేటర్లలోనే అసలు సమాధానం?**

సినిమాకు సంబంధించిన కీలక కథాంశాలను చిత్రబృందం బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సుమతి పాత్రకు సంబంధించిన విషయాల్లోనూ ఇప్పటివరకు అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడికాలేదు. అందువల్ల ప్రస్తుతం వినిపిస్తున్న అంశాలను ఊహాగానాలుగానే చూడాలి.సుమతి పాత్రకు ఎలాంటి ముగింపు ఇస్తారు? ఆమె కథ 'కల్కి 2'లో ఏ మలుపు తీసుకుంటుంది? అనే ప్రశ్నలకు సినిమా విడుదలైన తర్వాతే స్పష్టమైన సమాధానం లభించే అవకాశం ఉంది. ఇప్పటికే 'కల్కి 2'పై ఉన్న అంచనాలకు ఈ అంశం మరింత ఆసక్తిని జోడిస్తోంది.

## వన్డేల్లో రోహిత్ శర్మ అరుదైన ఘనత.. 12 వేల పరుగుల క్లబ్‌లో హిట్‌మ్యాన్

- ఈ ఘనత సాధించిన భారత మూడో క్రికెటర్‌గా రికార్డ్
- వేగంగా ఈ మైలురాయి చేరిన రెండో ఆటగాడిగా హిట్‌మ్యాన్
- సచిన్, కోహ్లీల తర్వాత ఈ క్లబ్‌లో చేరిన భారత బ్యాటర్
- గౌహతిలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత



భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ తన పేరిట మరో అరుదైన మైలురాయిని లిఖించుకున్నాడు. వన్డే క్రికెట్‌లో 12,000 పరుగుల మార్కును అధిగమించాడు. గువాహటి బర్సపరా స్టేడియంలో వెస్టిండీస్‌తో బుధవారం జరిగిన రెండో వన్డేలో ఈ ఘనత సాధించాడు. ఈ అరుదైన క్లబ్‌లో చేరిన మూడో భారత బ్యాటర్‌గా, ప్రపంచవ్యాప్తంగా ఏడో ఆటగాడిగా నిలిచాడు.

రోహిత్ శర్మ కేవలం 282 ఇన్నింగ్స్‌లలోనే 12 వేల పరుగుల మైలురాయిని చేరుకోవడం గమనార్హం. తద్వారా వన్డేల్లో అత్యంత వేగంగా ఈ ఘనతను అందుకున్న రెండో ఆటగాడిగా అతను రికార్డు నెలకొల్పాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ (242 ఇన్నింగ్స్‌లు) అగ్రస్థానంలో ఉండగా, 300 ఇన్నింగ్స్‌లలో ఈ ఫీట్ సాధించిన సచిన్ టెండూల్కర్‌ను రోహిత్ అధిగమించాడు. భారత ఆటగాళ్లలో సచిన్, కోహ్లీ తర్వాత ఈ మైలురాయిని చేరిన క్రికెటర్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. ప్రస్తుత మ్యాచ్‌లో అద్భుతమైన ఫామ్‌ను కనబరిచిన రోహిత్, అర్ధ సెంచరీతో రాణించాడు. తన కెరీర్‌లో ఇప్పటివరకు అతను 34 సెంచరీలు, 62 అర్ధ సెంచరీలు నమోదు చేశాడు. వన్డేల్లో మూడు డబుల్ సెంచరీలు బాదిన ఏకైక ఆటగాడిగా, అత్యధిక వ్యక్తిగత స్కోరు (264 నాటౌట్) సాధించిన బ్యాటర్‌గా రోహిత్ పేరిట అసాధారణ రికార్డులు ఉన్నాయి.

## హాకీలో ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్.. కొరియాకు షాక్, గోల్డ్ కోసం చైనాతో పోరు!

జపాన్ వేదికగా జరుగుతున్న 2026 ఆసియా క్రీడలలో భారత మహిళల హాకీ జట్టు అద్భుత ప్రదర్శనతో చరిత్ర సృష్టించింది. ఉత్కంఠభరితంగా సాగిన సెమీఫైనల్ పోరులో పటిష్టమైన దక్షిణ కొరియా జట్టును 2-0 గోల్స్ తేడాతో ఓడించి ఘన విజయం సాధించింది. ఈ విజయంతో సలీమా టెటే నేతృత్వంలోని భారత వనితలు నేరుగా ఫైనల్‌లోకి ప్రవేశించడమే కాకుండా, స్వర్ణ పతకం కోసం చైనాతో తలపడేందుకు రెడీ అయ్యారు.

**ఇషికా గోల్‌తో వీడిన డెడ్‌లాక్.. అదరగొట్టిన ఇండియా:**

మొదటి మూడు క్వార్టర్ల పాటు ఇరు జట్ల మధ్య నువ్వా నేనా అన్నట్లు హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో సౌత్ కొరియా డిఫెన్స్ చాలా పటిష్టంగా ఉండడంతో ఎలాంటి గోల్స్ నమోదు కాలేదు. కానీ మ్యాచ్ తారాస్థాయికి చేరుకున్న తరుణంలో.. 44వ నిమిషంలో టీమిండియా ప్లేయర్ ఇషికా అద్భుతమైన గోల్ సాధించి జట్టుకు గోల్స్ ఖాతా తెరిచింది. సుదీర్ఘంగా కొనసాగిన డెడ్‌లాక్‌ను బ్రేక్ చేసిన ఈ గోల్ మ్యాచ్ స్వరూపాన్ని పూర్తిగా మార్చేసింది.

**కెప్టెన్ సలీమా టెటే సూపర్ రన్.. భారత్ డబుల్ లీడ్:**

ఇక ఆ తరువాత నాలుగో, చివరి క్వార్టర్‌లో భారత జట్టు మరింత దూకుడు పెంచింది. జట్టు కెప్టెన్ సలీమా టెటే మిడ్-ఫీల్డ్ నుంచి ఎంతో చాకచక్యంగా డ్రిబ్లింగ్ చేస్తూ కొరియా షూటింగ్ సర్కిల్‌లోకి మెరుపు వేగంతో దూసుకెళ్లింది. ఆమె సృష్టించిన అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఇండియా ఆధిక్యాన్ని 2-0కి పెంచారు. చివరి వరకు ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా అద్భుతమైన డిఫెన్స్‌తో మ్యాచ్‌ను కైవసం చేసుకున్నారు.

**స్వర్ణ పతక పోరులో చైనాతో ఢీ:**

ఈ సెమీఫైనల్ విజయంతో ఆసియా క్రీడల ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత జట్టు, పసిడి పతకం కోసం చైనా జట్టుతో తలపడనుంది. గ్రూప్ దశ నుంచి అజేయంగా దూసుకొస్తున్న ఇండియన్ హాకీ అమ్మాయిలు, ఫైనల్‌లోనూ అదే జోరును కొనసాగించి దేశానికి స్వర్ణ పతకం అందించాలని కోట్లాది మంది భారతీయులు కోరుకుంటున్నారు.




Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com